

3లో..

నీట్ -యూజీ కౌన్సెలింగ్‌కు సిద్ధంకండి..

సూర్య

www.suryaa.com



# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com

బుధవారం 7 ఆగస్టు 2024 | పేజీలు 8



# జాబ్ కేలండర్లు ...
# నిరుద్యోగుల్లో ఆశలు నింపేనా..?

SSC, RRB, Police Exams **Reasoning** ★ విద్యా, ఉద్యోగ సమాచారం

DSC




జాగ్రఫీ 4లో..



కరెంట్ అఫైర్స్ 6లో..

APPSC, TGPSC





ఎకానమి 5లో..

# పోటీపరీక్షల ప్రత్యేకం

# జాబ్ కేలండర్లు ...నిరుద్యోగుల్లో ఆశలు నింపేనా..?

**ఒక వ్యక్తికైనా, వ్యవస్థకైనా పద్ధతి పాడు అవసరం. లేకపోతే కష్టాలను ఎదుర్కోవలసివస్తుంది. సాధారణ మనుషులకి సైతం ఓ సంవత్సరానికి ఒక కేలండర్ ఉంటుంది. ఆ కేలండర్‌ని బట్టి వారు ప్లాన్ చేసుకుంటారు. కానీ వ్యవస్థ నడవడానికి అవసరమైన ఉద్యోగాలను నింపడానికి మాత్రం ఒక ప్రణాళిక, పద్ధతి ఉండవు. ఎలక్షన్‌లు ఎపుడొస్తే అపుడే జాబ్ నోటిఫికేషన్లు. లేకపోతే లేదు. ఐదేళ్ళలో మిగిలిన నాలుగేళ్ళు ఉద్యోగాల ప్రకటనలకు రోడ్డుపై పోరాటాలు చేయవలసిందే. ప్రభుత్వం ఏదయినా సరే..... నిరుద్యోగుల పట్ల జరుగుతున్న తీరు ఇదే.**



చీమలు క్రమశిక్షణతో బారులు తీరి సిపాయిల్లా తమ కన్నా అరవై రెట్లు బరువున్న తిండి గింజలను మోసుకుంటూ వెళుతుంటాయి. వాటికీ ఒక ప్రణాళిక ఉన్నది. రాబోయేది వర్షాకాలం కాబట్టి తమ పుట్టల్లో ఈ చిట్టి గింజలను దాచుకుంటాయి. సృష్టిలోని ఈ చిన్న జీవులకే ఇంతగా ప్రణాళిక ఉన్నపుడు వ్యక్తులకి, వ్యవస్థలకి ఎంత ప్రణాళికలు-పద్ధతులు ఉండాలి? ఇది నేను ఇంతగా ఎందుకు చెపుతున్నానంటే, ఇంతవరకు పోటీ పరిక్షలకి ప్రిపేరయ్యేవారికి, రాష్ట్రాల స్థాయిలో ఒక కేలండర్ అంటూ లేకపోవడం దురదృష్టం. వానరాకడ-ప్రాణం పోకడ అన్నట్లు నిరుద్యోగుల పరిస్థితి ఉన్నది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి.

అయితే ఇటీవల ప్రభుత్వాల విధానం మారి పోతోంది. ఎన్నికల్లో తమ గెలుపు ఓటములకి ఉద్యోగార్థులు కారణం అవుతున్నారని అవి గ్రహించాయి. ఆలస్యంగానైనా ఈ విషయాన్ని గ్రహించాయి. కనుక తమ ఎన్నికల మ్యానిఫెస్టోల్లో ఉద్యోగాల కల్పనను టాప్ ప్రయారిటీలో పెడుతున్నాయి. ఆరు నెలల క్రితం అధికారం చేపట్టిన తెలంగాణా ప్రభుత్వం అయినా, రెండు నెలల క్రితం భారీ ఎత్తున మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అయినా నిరుద్యోగుల కివ్వాల్సిన ప్రాధాన్యాన్ని గుర్తించాయి. కనుకనే ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగుదేశం ప్రభుత్వం తొలి సంతకం ఉపాధ్యాయ నియామకాల దస్త్రం పై పెట్టింది. తెలంగాణా ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి 2024-2025 సంవత్సరపు జాబ్ కేలండర్‌ని ప్రకటించింది.

ఇదిగో డిగ్రీ పూర్తయ్యి బయటికి వచ్చేటప్పటికి ప్రభుత్వ రంగంలో ఇన్ని ఉద్యోగాలున్నాయి. పరవాలేదు, ఒక వన్ ఇయర్ కూర్చుంటే, సీరియస్‌గా ప్రిపేరయితే గవర్నమెంట్ జాబ్ కొట్టవచ్చు అన్న ఆశని ప్రభుత్వాలు కల్పించాలి. అలానే ప్రభుత్వాలు ప్రకటించే ఉద్యోగాల సంఖ్యనిబట్టి కూడా ఉద్యోగార్థులు ప్లాన్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఇది ప్రభుత్వాలపై పెద్ద బాధ్యత. ప్రతి ఏటా ప్రకటించబోయే ఖాళీల లెక్క తేల్చవలెనంటే ప్రభుత్వాలు గట్టి కార్యాచరణకు బాధ్యతగా పూనుకుంటే తప్ప ఇది జరగదు.

ఇవాళ, రేపు ఎమయిందంటే, అన్ని శాఖల్లో ఒకేసారి ఉద్యోగాలు వేస్తున్నారు. గ్రూప్-1,2,3 మరియు టీచర్ జాబ్స్... మంచిదే. కానీ టీచర్ జాబ్స్‌కి రాసేవారు గ్రూప్స్ కూడా రాస్తున్నారు. ముందు ఏదో ఒక ఉద్యోగం. కనుక పరీక్షల తేదీలు క్లాష్ వస్తున్నాయి. ఫలితంగా ఏ పరీక్ష వాయిదా వేయాలనో తెలియక తికమక జరుగుతుంది. ఉద్యోగార్థులు కూడా తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. కనుక కేలండర్‌లు రూపొందించేటపుడు విజ్ఞతతో, నిరుద్యోగులు రాసే పరీక్షలను గ్రిప్‌లో పెట్టుకొని మంచి అవగాహనతో ఉద్యోగాల పరీక్ష షెడ్యూళ్ళను ప్రకటించాలి. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో డిఎస్సీ పరీక్షలు ముందా? (లేదా) గ్రూప్-2 ముందా? అనే వివాదం చెలరేగి చివరకు గ్రూప్-2 డిసెంబరుకి పోయింది. కనుక జాబ్ కేలండర్ రూపొందించేటపుడు దీనిని పరిగణనలోకి తీసుకోవాలి.

యూత్ సహజంగానే ఆవేశంగా ఉంటారు. అది వారి తప్పు కాదు. వయసు ప్రభావం ఉండొచ్చు. చుట్టు పక్కలా పొడుచుకుతినేవారి వల్ల కావచ్చు. ఇంట్లో పరిస్థితులు కావచ్చు. ప్రభుత్వాలు సహృదయంతో అర్థం చేసుకోవాలి. తాము ఓట్ల కొరకు ప్రకటించే సంక్షేమ కార్యక్రమాలలో పెట్టే కోట్ల రూపాయలలో ఒక పావలా వంతు పెట్టిన సంవత్సరానికి సరిపడా ఉద్యోగాలు ఇవ్వవచ్చు.

మొన్న ఆంధ్రాలో జూన్ నెల చివరికి రెండు వేల మంది, జులై నెల చివరకి సుమారు ఎనిమిది వేలమంది రిటైర్ అయ్యారు. మరి ఆ ఉద్యోగాలు నింపాల్సిందేగా. రిటైర్ అయిన వారివే సుమారు పదివేల ఖాళీలయినాయి. ఇంచుమించు తెలంగాణలో కూడా అటూఇటుగా ఇవే రిటైర్‌మెంట్ అంకెలుండి ఉండవచ్చు.

ప్రభుత్వాలు చేయవలసినదల్లా కేలండర్ రూపొందించి సంవత్సరానికి ఇన్ని ఉద్యోగాలు అని ప్రకటనలు చేయాలి. దమ్మున్నవారు జాబులు కొడతారు. లేనివారు వేరేది ఏదోఒక వర్క్ చూసుకుంటారు. అదేదో వన్ ఇయర్‌లో తేలిపోతుంది కదా! సంవత్సరాల తరబడి కూర్చోలేం కదా!

**కేలండర్ దిశగా తెలంగాణా ప్రభుత్వం :**

తెలంగాణా ప్రభుత్వం ఇటీవల 2024-2025



సంవత్సరానికి జాబ్ కేలండర్‌ని ప్రకటిస్తూ పత్రికా ప్రకటన జారీ చేసింది. సంతోషం. అయితే ఇందులో రాబోయే ఉద్యోగాలు సంఖ్య ఎంతనో ప్రకటించలేదు. కనీసం సుమారుగా ఇన్ని ఉండవచ్చు అని ప్రకటించి ఉంటే బాగుండేది. సరే, ప్రభుత్వానికి సమయం లేదు, కానీ ఆ లెక్కలేవో త్వరలోనే తెలిపితే బాగుంటుంది. ఇప్పటికే ఉద్యోగార్థుల్లో ఆశలు చిగురించాయి. కేలండర్ కనుక సక్సెస్ అయితే ఉద్యోగార్థుల కళ్ళల్లో కాంతులు నింపినట్లే. కాకపోతే ఈ కేలండర్‌లో మాత్రం నింపబడే శాఖలను పేర్కొనటం ముదావహం. ఆయా శాఖల్లో నింపబోయే ఉద్యోగాలకి అర్హతలు కలిగినవారు ఆశలు పెట్టుకోవచ్చు. తెలంగాణాలో గ్రూప్-1 563 ఉద్యోగాలకి గాను అక్టోబరు 21 నుండి మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. ఇది ప్రిలిమ్స్ పాసయిన వారికి సువర్ణ అవకాశం. మళ్ళీ ఎన్నడూ ఇంతగా గ్రూప్-1 ఉద్యోగాలు రావు. కనుక పట్టుపట్టరాదు, పట్టిన విడువరాదు.

**మరి ఎ.పి. విషయం ఏమిటి?**

ఒక మాట చెప్పాలంటే, నిరుద్యోగుల ఎజెండా కేంద్రంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నిరుద్యోగ భృతి మరియు ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చే నాటికి గ్రూప్-2, గ్రూప్-1 మరియు కానిస్టేబుల్ పరీక్షలు, ఆరువేల డి.ఎస్.సి. ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ పెండింగ్‌లో ఉంది. కొత్త ప్రభుత్వం రాగానే ఆరువేల డి.ఎస్.సి. ఉద్యోగాలను పదహారు వేలు చేసి, వీటిని డిసెంబరు వరకు నింపుతామని సి.ఎం. తొలి సంతకం చేసినారు. ఇపుడు మనం చెప్పుకున్న ఈ ఉద్యోగాలన్నీ గత ఐదేళ్ళలో నింపాల్సినవి. కనుక ప్రభుత్వ తక్షణ కర్తవ్యం ఈ పెండింగ్ రిక్రూట్‌మెంట్‌లపై దృష్టి సారిస్తూనే రేపు జనవరి 2025కి జాబ్ కేలండర్‌ని ప్రకటించాలి. ఈ ఐదేళ్ళలో చాలామంది ఫ్రెషర్స్ అంటే డిగ్రీ హోల్డర్స్ బయటికి వచ్చారు. వీరు రేపు జనవరి 2025 జాబ్ కేలండర్ కొరకు ఎదురుచూస్తున్నారు. యువగళం యాత్రలో ఇప్పటి మంత్రి లోకేష్, పదేపదే జాబ్ కేలండర్ గురించి ప్రస్తావించారు. దానికి తోడు మనం ఇంతకుముందే చెప్పుకున్నట్లుగా జూన్, జులై నెలల్లోనే ఆంధ్రప్రదేశ్‌లో వివిధ శాఖలనుండి సుమారుగా పదివేల మంది రిటైర్ అయ్యారు. నిజానికి వీరు 2021 జూన్, జులైలలో నాలుగేళ్ళ క్రితం రిటైర్ అవ్వాల్సిన వాళ్ళు. కానీ ప్రభుత్వాలు పదవీ విరమణను నాలుగేళ్ళు పొడిగించాయి. మీకు తెలిసిందే. కనుక జనవరిలో జాబ్ కేలండర్ కొరకు ప్రభుత్వం ఇప్పటి నుండే కసరత్తు చేస్తే మంచిది.

**తమిళనాడులో ఆల్రెడీ జాబ్ కేలండర్ :**

తమిళనాడులోని స్టాలిన్ ప్రభుత్వం గత సంవత్సరం నుండే జాబ్ కేలండర్‌ని ప్రకటించింది. తమ కేలండర్‌లో ఉద్యోగాల సంఖ్యను కూడా ప్రకటిస్తూ నోటిఫికేషన్ నాటికి మరిన్ని పెరిగే అవకాశం ఉన్నదని, వాటిని కూడా ఇపుడున్న వాటితో కలిపి నోటిఫికేషన్‌లు ఇస్తామని మరీ స్టాలిన్ ప్రభుత్వం ప్రకటించింది. నిజంగా అభినందనీయం.

**యు.పి.ఎస్సీ. ఆదర్శం :**

విచిత్రం ఏంటంటే యుపిఎస్సీ, దేశం మొత్తానికి జాబ్ కేలండర్‌ని పక్కా షెడ్యూల్ ప్రకారం ఇస్తుంటే, రాష్ట్రాల్లో మాత్రం జాబ్ కేలండర్ కాన్సెప్ట్ కేవలం చెప్పుకోవటానికే పరిమితం అవుతుంది. దీనికి ముఖ్య కారణం రాష్ట్రాలు మాత్రం ఉద్యోగాల ప్రకటనను ఎన్నికల తాయిలంగా చూడడం వల్లే అసలు సమస్య వస్తుంది. కనుక చిత్తశుద్ధి అవసరం.

**నిరుద్యోగుల బాధలను తండ్రిలా పెద్ద మనసుతో ప్రభుత్వాలు ఆలోచించి జాబ్ కేలండర్‌లను ఇవ్వాలి. లేకపోతే నిరుద్యోగ యువతశక్తి నిర్వీర్యం అవుతుంది. ఇది ఉభయ తెలుగు రాష్ట్రాలకు మంచిది కాదు.**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

**టిఎస్‌పిఎస్‌సి గ్రూప్-1 మెయిన్స్ అక్టోబరు 2024**
**తెలంగాణ మూవ్‌మెంట్ & స్టేట్ ఫార్మేషన్**
**ముఖ్యమైన ప్రశ్నలు .... వచ్చే వారం ...**

## తెలంగాణ జాబ్ క్యాలెండర్




ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న తెలంగాణ జాబ్ క్యాలెండర్ వచ్చేసింది. అసెంబ్లీ వేది కగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ జాబ్ క్యాలెండర్ విడుదల చేశారు. దీనిలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన తేదీలను ప్రకటించారు.

తాజాగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం.. టీజీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్-2ను డిసెంబరులో, గ్రూప్-3 నవంబరులో జరగనున్నాయి. అలాగే.. నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. వచ్చే ఏడాది జనవరిలో టెట్ పరీక్షలు జరగనున్నాయి. ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోసం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టు నెలలో ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. అలాగే ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు వచ్చేఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదల చేసి ఈ ఎగ్జామ్స్ మేలో నిర్వహించే విధంగా ప్రణాళిక రూపొందించారు. వీటి వివరాలు..

| ఉద్యోగం | నోటిఫికేషన్ | పరీక్ష జరిగే నెల |
|---|---|---|
| డిగ్రీ లెక్చరర్స్ | జూన్ 2025 | సెప్టెంబర్ 2025 |
| రెసిడెన్షియల్ డిగ్రీ లెక్చరర్స్ | జూన్ 2025 | సెప్టెంబర్ 2025 |
| గ్రూప్-2 | మే 2025 | అక్టోబర్ 2025 |
| గ్రూప్-3 | జూలై 2025 | నవంబర్ 2025 |
| ఎగ్జిక్యూటివ్ పోస్టులు | జూలై 2025 | నవంబర్ 2025 |
| ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ | ఫిబ్రవరి 2025 | మే 2025 |
| టెట్ | ఏప్రిల్ 2025 | జూన్ 2025 |
| గ్రూప్ -1 మెయిన్స్ | ఇష్యూడ్ | జులై 2025 |
| ఎస్ఐ పోస్టులు | ఏప్రిల్ 2025 | ఆగష్టు 2025 |
| కానిస్టేబుల్ పోస్టులు | ఫిబ్రవరి 2025 | జూన్ 2025 |
| గ్రూప్ -1 | ఇష్యూడ్ | అక్టోబర్ 2024 |
| గ్రూప్ -2 | ఇష్యూడ్ | డిసెంబర్ 2024 |
| గ్రూప్ -3 | ఇష్యూడ్ | నవంబర్ 2024 |
| ఫార్మా పోస్టులు | సెప్టెంబర్ 2024 | నవంబర్ 2024 |
| ఇంజనీర్స్ | అక్టోబర్ 2024 | జనవరి 2025 |
| గెజిటెడ్ ఇంజినీర్స్ | అక్టోబర్ 2024 | జనవరి 2025 |
| టెట్ 2024 | నవంబర్ 2024 | జనవరి 2025 |
| గెజిటెడ్ ఆఫీసర్స్ | జనవరి 2025 | ఏప్రిల్ 2025 |
| డీఎస్సీ 2025 నోటిఫికేషన్ | ఫిబ్రవరి 2025 | ఏప్రిల్ 2025 |

**జాబ్ లెస్ క్యాలెండర్**

ఉద్యోగాలసంఖ్య, నోటిఫికేషన్ తేదీలు స్పష్టంగా ఉంటేనే జాబ్ క్యాలెండర్ అవుతుందని, జాబ్ క్యాలెండర్‌పై తన మిత్రపక్షం డీఎంకేను చూసైనా కాంగ్రెస్ నేర్చుకోవాలని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలతో పాటు జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని చెప్పారని కానీ ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో పరీక్ష నిర్వహించే తేదీలు, అర్హతలు తప్ప మరేమీ లేవని నిరుద్యోగులు అంటున్నారు. ప్రభుత్వం క్యాలెండర్‌లో పొందుపరిచిన వివరాలతో నిరుద్యోగులకు ఏం లాభం చేకూరుతుందని కేవలం స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా క్యాలెండర్ విడుదల చేసినట్టుందని వారు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. మెజారిటీ నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ ప్రకటించటాన్ని స్వాగతిస్తూనే, ప్రభుత్వం యూపీఎస్సీ తరహాలో సరైన వివరాలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.




# నీట్-యుజీ కౌన్సెలింగ్‌కు సిద్ధంకండి...

**దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నీట్ యుజీ 2024 కౌన్సెలింగ్ ప్రక్రియ ఆగస్టు 14 నుంచి ప్రారంభం కానుంది. ఈనేపథ్యంలో నీట్ యుజీ కౌన్సెలింగ్ వివరాలు తెలుసుకుందాం..**

దేశవ్యాప్తంగా మొత్తం 710 వైద్య కాలేజీల్లో సుమారు 1.10 లక్షల ఎంబీబీఎస్ సీట్ల ప్రవేశాల కోసం కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. వీటితోపాటు 21,000 బీడీఎస్ సీట్లతోపాటు ఆయుష్, నర్సింగ్ సీట్లను కూడా భర్తీ చేయనున్నారు. ఆలిండియా కోటా 15 శాతం సీట్లతోపాటు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఎయిమ్స్, జిప్‌మర్‌లోని ఎంబీబీఎస్ సీట్ల భర్తీప్రక్రియ నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో NEET UG కౌన్సెలింగ్ నిర్వహణను డాక్టర్ వైఎస్ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, తెలంగాణలో కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వ విద్యాలయం నిర్వహిస్తాయి.

జాతీయ స్థాయిలో నీట్ ర్యాంకులను ఎన్‌టీఏ ప్రకటించింది. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర స్థాయి మెరిట్ జాబితాలు కూడా విడుదలయ్యాయి. ఆగస్టు 14వ తేదీ నుంచి ఎంబీబీఎస్‌లో అకడమిక్‌సెషన్ ప్రారంభం అవుతుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ప్రకటించింది.

**అర్హతలు**

- దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తప్పనిసరిగా 10+2 పూర్తి చేసి ఉండాలి లేదా PCB/ బయోటెక్నాలజీతో సమానమైన పరీక్షలో కనీసం 50% మార్కులతో, BC/SC/ST కేటగిరీ అభ్యర్థులకు 40% మార్కుల తో ఉత్తీర్ణులై ఉండాలి.
- అభ్యర్థులు 31-12-2024 నాటికి 17 సంవత్సరాలు పూర్తి అయి ఉండాలి.
- 02-01-2004న లేదా ఆతర్వాత పుట్టిన అభ్యర్థులు MBBS, BDS కోర్సుల్లో ప్రవేశానికి అర్హులు కారు.
- అభ్యర్థులు తప్పనిసరిగా రాష్ట్రంలో స్థానిక , స్థానికేతర స్థితిని సంతృప్తి పరచాలి.
- అథారిటీ సూచించిన నీట్ పరీక్షలో కట్-ఆఫ్ స్కోర్‌ను పొందాలి.

**రిజిస్ట్రేషన్ కోసం కావలసిన వివరాలు**

రిజిస్ట్రేషన్ కోసం అభ్యర్థులు నీట్ 2024 రోల్ నంబర్,పుట్టిన తేది,మొబైల్ నంబం కలిగి ఉండాలి. ఈ ధృవీకరించిన తర్వాత, సిస్టమ్ అభ్యర్థి కోసం ఒక ప్రత్యేక రిజిస్ట్రేషన్ IDని రూపొందిస్తుంది. భవిష్యత్తులో ఖాతాకు లాగిన్ చేయడానికి ఈ రిజిస్ట్రేషన్ ID ఉపయోగ పడుతుంది.

**రిజిస్ట్రేషన్ మరియు ధృవీకరణ రుసుము**

రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి, అభ్యర్థులు రిజిస్ట్రేషన్/ధృవీకరణ రుసుమును చెల్లించాలి. ఈ రుసుమును క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్/నెట్ బ్యాంకింగ్ ఉపయోగించిఆన్‌లైన్‌లో చెల్లించాలి.జనరల్, OBC అభ్యర్థులు రూ.3,500, SC/ST అభ్యర్థులు రూ.2,900 చెల్లించాలి.

**నీట్ కౌన్సెలింగ్‌లో ఎన్ని రౌండ్లు ఉన్నాయి?**

సాంప్రదాయకంగా నాలుగు రౌండ్ల నీట్ కౌన్సెలింగ్ ఉంటుంది. ఇవి క్రింది విధంగా ఉన్నాయి: రౌండ్ 1, రౌండ్ 2, రౌండ్ 3 మరియు స్ట్రే వేకెన్సీ రౌండ్. ఖాళీగా ఉన్న ఖాళీల రౌండ్ తర్వాత కూడా సీట్లు ఖాళీగా ఉంటే, అదనపు సీట్ల కేటాయింపు రౌండ్ ఉంటుంది. వీటిలో మూడింటిని మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తుంది. ఆలిండియా (AIQ) కోటా సీట్ల కేటాయింపులో పాల్గొనడానికి, విద్యార్థులు MCC అధికారిక వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి. రాష్ట్ర కోటా సీట్ల కోసం, విద్యార్థులు సంబంధిత రాష్ట్ర నీట్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలి.

**నీట్ సీట్ మ్యాట్రిక్స్**

కౌన్సెలింగ్ కోసం సీట్ మ్యాట్రిక్స్ ఎంపిక నింపే ప్రక్రియ ముఖ్యమైనది. NEET కౌన్సెలింగ్ యొక్క ప్రతి రౌండ్ కోసం సీట్ల ఎంపికలను పూరించడానికి మరియు లాక్ చేయడానికి ముందు, అభ్యర్థులు తప్పనిసరిగా సీట్ మ్యాట్రిక్స్ లేదా సీట్ ఖాళీని పరిశీలించి, ఆపై ఎంపికలను నమోదు చేయాలి. మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందు సీట్ మ్యాట్రిక్స్‌ను విడుదల చేస్తుంది. ఇది మొత్తం నాలుగు రౌండ్ల కౌన్సెలింగ్ కోసం మొత్తం సీటు మ్యాట్రిక్స్ ఇస్తారు. రౌండ్ 1 కౌన్సెలింగ్‌లో పాల్గొనే అభ్యర్థులు మొత్తం సీట్ల గ్యామట్ నుండి ఎంచుకోవాలి. రెండవ రౌండ్ నుండి, కొత్తగా కలుపబడిన సీట్లు, స్పష్టమైన మరియు వర్చువల్ ఖాళీల పరంగా సీట్ మ్యాట్రిక్స్ విడుదల చేయ బడుతుంది. ప్రతి రౌండ్ కౌన్సెలింగ్‌తో, అందుబాటులో ఉన్న సీట్లు లేదా ఖాళీగా ఉన్న సీట్ల సంఖ్య తగ్గుతుంది.

**నీట్ వెబ్ కౌన్సెలింగ్ సీట్ల కేటాయింపు**

వెబ్ కౌన్సెలింగ్ సమయంలో అభ్యర్థి నింపిన ఎంపిక మరియు రాష్ట్ర మెరిట్ జాబితాలో వారి స్థానం ఆధారంగా, సీట్లను కేటాయిస్తారు. అభ్యర్థులు తమకు కేటాయించిన ఇన్‌స్టిట్యూట్‌లో రిపోర్ట్ చేయాలి. గడువుకు ముందే అకడమిక్ ఫీజు చెల్లించాలి. మొదటి రౌండ్ తర్వాత ఖాళీగా ఉన్న సీట్లు తదుపరి రౌండ్‌కు తరలించ బడతాయి. ప్రతి రౌండ్‌కు ప్రత్యేక సీట్ల కేటాయింపు జాబితా విడుదల చేయబడుతుందని అభ్యర్థులు గమనించాలి.

**ఆలిండియా కోటా సీట్ల భర్తీకి మొదటి రౌండ్ కౌన్సెలింగ్ షెడ్యూల్:**

- రిజిస్ట్రేషన్ తేదీలు: ఆగస్టు 14 నుంచి 20 వరకు
- సీట్ల కేటాయింపు ప్రక్రియ తేదీలు: ఆగస్టు 21, 22
- సీట్ల కేటాయింపు ఫలితాల వెల్లడి: ఆగస్టు 23
- సీట్లు పొందిన వారు కాలేజీల్లో చేరాల్సిన తేదీలు: ఆగస్టు 24 నుంచి 29వ వరకు.

**రెండో రౌండ్ కౌన్సెలింగ్ షెడ్యూల్:**

- రిజిస్ట్రేషన్ తేదీలు: సెప్టెంబరు 5 నుంచి 10వ తేదీ వరకు
- సీట్ల కేటాయింపు ప్రక్రియ తేదీలు: సెప్టెంబరు 11, 12
- సీట్ల కేటాయింపు ఫలితాల వెల్లడి: సెప్టెంబర్ 13
- సీట్లు పొందిన వారు కాలేజీల్లో చేరాల్సిన తేదీలు: సెప్టెంబర్ 14 నుంచి 20 వరకు.



**మూడో రౌండ్ కౌన్సెలింగ్ షెడ్యూల్:**

- రిజిస్ట్రేషన్ తేదీలు: సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 2 వరకు
- సీట్ల కేటాయింపు ప్రక్రియ తేదీలు: అక్టోబరు 3 నుంచి 4 వరకు
- సీట్ల కేటాయింపు ఫలితాల వెల్లడి: అక్టోబరు 5
- సీట్లు పొందిన వారు కాలేజీల్లో చేరాల్సిన తేదీలు: అక్టోబర్ 6 నుంచి 12 వరకు.

**రాష్ట్ర కోటా కౌన్సెలింగ్ ప్రక్రియ (కన్వీనర్ కోటా)**

**దశ 1 - లాగిన్ & రిజిస్ట్రేషన్:**

NEET కౌన్సెలింగ్ ఆన్‌లైన్ పోర్టల్‌లోకి ప్రవేశించడానికి, దరఖాస్తుదారులు 'వెబ్ కౌన్సెలింగ్' ఎంపికపై క్లిక్ చేయాలి. ఆ తర్వాత దరఖాస్తుదారులు తప్పనిసరిగా తమ NEET ర్యాంక్, రోల్ నంబర్ మరియు దరఖాస్తు ఫారమ్ రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేయాలి.

**దశ 2 - ఛాయిస్ ఫిల్లింగ్ ప్రాసెస్:**

కౌన్సెలింగ్ ఆన్‌లైన్ ఎంపిక ఫిల్లింగ్ స్క్రీన్‌పై కనిపిస్తుంది. కళాశాల, కళాశాల కోడ్, స్థలం, కోర్సులు మరియు జిల్లా పేరుతో కళాశాలల జాబితా అందుబాటులో ఉంటుంది.

**దశ 3 - ఎంపికలను సేవ్ చేయడం:**

విజయవంతంగా ప్రాధాన్యతను ఎంచుకున్న తర్వాత, ఎంచుకున్న వివరాలను పూరించాలి. తరువాత 'సేవ్' బటన్‌పై క్లిక్ చేయాలి. కౌన్సెలింగ్ షెడ్యూల్ చేయబడిన సమయం తర్వాత పూరించిన ఎంపికలు వాటంతట అవే లాక్ చేయబడతాయి. నమోదిత మొబైల్ నంబర్‌కు OTP పంపబడుతుంది, అది తప్పనిసరిగా అందించబడిన స్థలంలో నమోదు చేయాలి, ఆపై 'నిర్ధారించు' బటన్‌పై క్లిక్ చేయాలి.

**దరఖాస్తు విధానం**

దశ 1: అభ్యర్థి తప్పనిసరిగా అధికారిక వెబ్‌సైట్‌ను (AP అభ్యర్థులుhttp://ntruhs.ap.nic.in,తెలంగాణ అభ్యర్థులుhttps://www.knruhs.telangana. gov.in సందర్శించాలి .

దశ 2: "కొత్త రిజిస్ట్రేషన్" ఎంపికపై క్లిక్ చేయండి.

దశ 3 (వ్యక్తిగత సమాచారం):
ఖాతాను విజయవంతంగా నమోదు చేసి, యాక్టివేట్ చేసిన తర్వాత, అభ్యర్థులు తమ వ్యక్తిగత సమాచారాన్ని పూరించాలి. దరఖాస్తు ఫారమ్‌ను పూరించేటప్పుడు మొత్తం సమాచారం సరైనదని నిర్ధారించుకోండి.

దశ 4 (ఫోటో మరియు సంతకాన్ని అప్‌లోడ్ చేయండి): వ్యక్తిగత సమాచారాన్ని నమోదు చేసిన తర్వాత, అభ్యర్థి తన పాస్‌పోర్ట్-సైజ్ ఫోటోగ్రాఫ్‌ను అప్‌లోడ్ చేయాలి (అభ్యర్థుల పేరు మరియు స్నాపింగ్ తేదీని కలిగి ఉన్న ప్లకార్డ్‌తో ఫోటో తప్పనిసరిగా స్నాప్ చేయబడాలి), మరియు పూర్తి సంతకం సరిగ్గా స్కాన్ చేసిన తర్వాత హిందీ మరియు ఆంగ్లంలో (పెద్ద అక్షరంలో కాదు). ఫోటో మరియు సంతకాన్ని అప్‌లోడ్ చేసిన తర్వాత, "సేవ్ & కంటిన్యూ" బటన్‌ను క్లిక్ చేయండి.

దశ 5 (విద్యా సమాచారం): స్కాన్ చేసిన ఫోటో మరియు సంతకాన్ని అప్‌లోడ్ చేసిన తర్వాత, అభ్యర్థి తన విద్యా సమాచారాన్ని కంప్యూటర్ స్క్రీన్‌పై నమోదు చేసి, "సేవ్ & కంటిన్యూ" బటన్‌ను క్లిక్ చేయాలి.

దశ 6 (కౌన్సెలింగ్ ఫీజు చెల్లింపు): అవసరమైన అన్ని వివరాలను పూరించిన తర్వాత, అభ్యర్థులు తప్పనిసరిగా చెల్లింపును కొనసాగించాలి. కౌన్సెలింగ్ ఫీజు రీఫండ్ చేయబడదు.

**కౌన్సెలింగ్ ఫీజు చెల్లింపు కోసం క్రింది రెండు మోడ్‌లు ఉన్నాయి:**

బ్యాంక్ చలాన్ ద్వారా చెల్లింపు: అభ్యర్థి కౌన్సెలింగ్ రుసుమును బ్యాంక్ చలాన్ ద్వారా చెల్లించాలనుకుంటే, అతను/ఆమె కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపించే పేమెంట్ మోడ్ నుండి ఆఫ్‌లైన్/NEFT చలాన్ ఎంపికను ఎంచుకుని, చలాన్‌ను డౌన్‌లోడ్ చేసి, ప్రింట్ పొంది,ఏదైనా బ్యాంక్‌ని సందర్శించాలి. షెడ్యూల్ చేయబడిన చివరి తేదీ వరకు, కౌన్సెలింగ్ రుసుమును NEFT మోడ్ ద్వారా చెల్లించవచ్చు.

ఆన్‌లైన్ చెల్లింపు: అభ్యర్థి కౌన్సెలింగ్ రుసుమును ఆన్‌లైన్ మోడ్ ద్వారా చెల్లించాలనుకుంటే, క్రెడిట్ కార్డ్ / డెబిట్ కార్డ్/నెట్ బ్యాంకింగ్, ద్వారా కంప్యూటర్ స్క్రీన్‌పై కనిపించే చెల్లింపు మోడ్ నుండి ఆన్‌లైన్ ఎంపికను ఎంచుకోవాలి

**నీట్ - 2024 కటాఫ్**

| వర్గం | కట్ ఆఫ్ స్కోర్ (720 మార్కులకు) AP | తెలంగాణ |
|---|---|---|
| జనరల్, EWS | 162 | 162 |
| SC/ST/BC | 161 - 127 | 127 |
| వికలాంగులు | 143-127 | 144 |

ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పూర్తి వివరాలకు http://drys-ruhs.edu.in/index.html వెబ్‌సైట్, తెలంగాణ విద్యార్థులు పూర్తి వివరాలకు https://www.knruhs.telangana.gov.in వెబ్‌సైట్ చూడొచ్చు.

అభ్యర్థులు గత ఏడాది జాతీయ, రాష్ట్ర స్థాయి ఏ ర్యాంకుకు ఏ కాలేజీలో సీటు వచ్చిందో సరి పోల్చుకుని ఈసారి తమకు వచ్చిన ర్యాంకు ఆధారంగా ఏ కాలేజీలో సీటు వచ్చే అవకాశాలున్నాయో అంచనా వేసుకోవచ్చు. NEET UG కౌన్సెలింగ్ పూర్తి షెడ్యూల్ వివరాలకు అధికారిక వెబ్‌సైట్ https://mcc.nic.in చూడండి.

**నీట్ 2024 కౌన్సెలింగ్ కోసం అవసరమైన పత్రాలు**

నీట్ కౌన్సెలింగ్ 2024లో పాల్గొనేందుకు అభ్యర్థులు కింది పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి:

- NEET 2024 అడ్మిట్ కార్డ్
- NEET 2024 స్కోర్‌కార్డ్
- ఆధార్ కార్డ్
- 10వ తరగతి సర్టిఫికేట్ లేదా జనన ధృవీకరణ పత్రం
- 10 మరియు 12 తరగతుల మార్క్‌షీట్
- 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు పాస్ సర్టిఫికెట్
- బదిలీ సర్టిఫికేట్ (చివరి సంస్థ నుండి)
- శాశ్వత కుల ధృవీకరణ పత్రం (వర్తిస్తే)
- తల్లిదండ్రులు లేదా బంధువు యొక్క SSC/SSLC సర్టిఫికేట్ (వర్తిస్తే)
- మైనారిటీ సర్టిఫికేట్ (వర్తిస్తే)
- ఆదాయ ధృవీకరణ పత్రం (ఫీజు మినహాయింపు క్లెయిమ్ చేసే వారికి)
- EWS సర్టిఫికేట్ (EWS కేటగిరీ కింద రిజర్వేషన్ క్లెయిమ్ చేసే వారికి)
- నివాస ధృవీకరణ పత్రం (ఆంధ్రప్రదేశ్/తెలంగాణ వెలుపల ఉన్న సంస్థలలో చదివిన అభ్యర్థులకు)
- పాస్ పోర్టు ఫోటోలు

**నీట్ 2024 కౌన్సెలింగ్ సీట్ల వివరాలు**

| | |
|---|---|
| APలో ప్రభుత్వ MBBS సీట్ల సంఖ్య | 3235 |
| APలో ప్రైవేట్ MBBS సీట్ల సంఖ్య | 3050 |
| APలో ప్రభుత్వ BDS సీట్ల సంఖ్య | 140 |
| APలో ప్రైవేట్ BDS సీట్ల సంఖ్య | 1400 |
| తెలంగాణలో ప్రభుత్వ MBBS సీట్ల సంఖ్య | 4115 |
| తెలంగాణలో ప్రైవేట్ MBBS సీట్ల సంఖ్య | 3600 |
| తెలంగాణలో మొత్తం MBBS సీట్ల సంఖ్య | 8715 |
| తెలంగాణలో ప్రభుత్వ BDS సీట్ల సంఖ్య | 100 |
| తెలంగాణలో ప్రైవేట్ BDS సీట్ల సంఖ్య | 1025 |
| తెలంగాణలో మొత్తం BDS సీట్ల సంఖ్య | 1125 |

సూర్య



# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



జలావరణం

- భూ ఉపరితలం పై 71% నీరు, 29% భూభాగం విస్తరించి ఉన్నాయి.
- ఉత్తరార్ధగోళంలో భూ భాగం అధికంగా, దక్షిణార్ధ గోళంలో జలభాగం అధికంగా విస్తరించి ఉన్నాయి.
- భూ ఉపరితలంపై ఉండే నీటి పరిమాణంలో అత్యధికంగా ఉప్పునీటి శాతం 97.25% కలదు.
- మంచినీటి విస్తరణ శాతం 2.75% లేక 3%
- భూమిపై ఉండే మంచినీటి విస్తరణ ప్రాంతాలు :
  మంచురూపంలో 68.7% (ధృవాల వద్ద)
  భూగర్భజలాలు - 29.9%
  ఇతరులు - 1.4%
- సముద్రజలాలలోని లవణీయతను పిపిటి (పార్ట్ పర్ థౌజెండ్) రూపంలో లెక్కిస్తారు. (1000 గ్రాముల సముద్రజలాలు)
- సముద్రజలాల్లో ఉండే ఉప్పునీటి శాతం 71.8%
- ప్రవహించే నదీ నీటిలో లవణీయత - 2%
- త్రాగునీటిలో లవణీయత శాతం - 1%
- బోరుబావిలో /వ్యవసాయపు నీటిలో - 3%
- సాధారణ లవణీయతా శాతం - 35%
- అత్యధిక లవణీయత కలిగిన జలభాగాలు :
  డాన్ జోన్ సరస్సు - 440% - అంటార్కిటికా
  రెట్బా సరస్సు - 400% - సెనెగల్
  వాండా సరస్సు - 350% - అంటార్కిటికా
- తక్కువ లవణీయత కలిగిన జలభాగాలు :
  1. బాల్టిక్ సముద్రం - 10%
  హడ్సన్ అఖాతం - 3-15%
- సముద్ర చలనాలు : 3 రకాలు (7వ తరగతి)
  1. తరంగాలు
  2. పోటు-పాటు
  3. ప్రవాహాలు

**తరంగాలు (వేవ్స్)** : సముద్ర ఉపరితలంపై వీచే సున్నితమైన గాలుల వలన తరంగాలు ఏర్పడతాయి.
ఈ తరంగాలు 2 రకాలు.

**పర్వవేలా తరంగాలు** : పౌర్ణమి, అమావాస్య రోజులలో సూర్యచంద్రుల గురుత్వాకర్షణశక్తి వలన సముద్రమట్టం సాధారణ స్థితి కన్నా ఎక్కువ ఎత్తుకు ఎగసిపడటాన్ని పర్వవేలా తరంగాలు అని పిలుస్తారు.

**లఘువేలా తరంగాలు** : చాంద్రమాసం 1,3 వారాలలో సముద్రమట్టం సాధారణ స్థితికంటే తక్కువ ఎత్తుకు ఎగసిపడటాన్ని లఘువేలా తరంగాలుగా పిలుస్తారు.

**పోటు-పాటు** : సముద్రమట్టం లయబద్ధంగా పెరగడంను పాటు అని, తగ్గటంను పోటుగా పిలుస్తారు.

- 1పాటు 1 పోటుల మధ్య కాలవ్యవధి గం.6-13 ని॥లు.
- పాటు, పోటులు చేపలు పట్టేవారికి అనుకూలంగా ఉంటాయి.
- పాటు-పోటుకి మధ్య కాలము గం.12-26ని॥లు.

**ప్రవాహాలు** : సముద్రజలాలు 2 రూపాలలో ప్రవహిస్తూ ఉంటాయి.

**ఉష్ణప్రవాహాలు** : ఇవి భూమధ్యరేఖా ప్రాంతం నుండి ధృవాల వైపుగా ప్రవహిస్తాయి. ఉదాః గల్ఫ్‌స్ట్రీమ్, ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్, అగులాస్

**శీతల ప్రవాహాలు** : ఇవి ధృవప్రాంతం నుండి భూమధ్యరేఖ వైపుగా ప్రవహిస్తాయి. ఉదా.: లాబ్రడాల్, బెంగుల్వా, పెరూ శీతల ప్రవాహాలు.

**మహా సముద్రాలు :5**

**1. పసిఫిక్ మహాసముద్రం** : ఇది ట్రయాంగిల్ ఆకారంలో కలదు.
- మహాసముద్రాలలో కెల్లా పెద్దది.
- దీనిని ప్రశాంతత సముద్రంగా పిలుస్తారు.
- అత్యధికంగా అగ్నిపర్వతాలు (67%) ఈ మహాసముద్రంలోనే ఏర్పడతాయి.
- ఇందులో ఉండే లోతైన ప్రాంతం మెరియానా ట్రెంచ్ (11,022మీ)

**2. అట్లాంటిక్ మహాసముద్రం**
- ఇంగ్లీష్ అక్షరం 'ఎస్' ఆకారంలో ఉంటుంది.
- ఇది రెండో పెద్ద మహాసముద్రం. దీనిపై అత్యధికంగా వర్తక వ్యాపార కార్యక్రమాలు నిర్వహించబడతాయి. (ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఐరోపా, ఆఫ్రికా)
- కల్లోలిత మహాసముద్రంగా పిలుస్తారు.
- అత్యధిక ఖండాలతో తీరప్రాంతాన్ని కలిగి ఉంది.
- ఇందులో ఉండే లోతైన ప్రాంతం : ప్యూర్టోరికా/నేవ్స్ (10,475మీ)

**3. హిందూ మహాసముద్రం :**
- 'ఎమ్' ఇంగ్లీష్ అక్షరం ఆకారంలో కలదు.
- దీనిని ఉష్ణమండల మహాసముద్రంగా పిలుస్తారు.
- ఇందులో ఉండే లోతైన ప్రాంతం జావా ట్రెంచ్ (7,450మీ)

**4. అంటార్కిటికా మహాసముద్రం :**
- దీనిని దక్షిణ మహాసముద్రంగా పిలుస్తారు.
- ఈ సముద్రం 6 నెలలు గడ్డకట్టబడి, 6 నెలలు సముద్రంగా ఉంటుంది.

**5. ఆర్కిటిక్ మహాసముద్రం :**
- మహాసముద్రాలలో చిన్నది.
- సంవత్సరం పొడుగుగా మంచుచే గట్టకట్టబడి ఉంటుంది.




## జలావరణం

**సముద్ర భూతలం / అంతర్నిర్మాణం :**
- సముద్ర ఉపరితలం నుండి అంతర్భాగంలోనికి వెళ్ళేకొలది ఉష్ణోగ్రత తగ్గుతుంది.
- మొదటి కి.మీ. పరిధిలో ఎక్కువగా ఉష్ణోగ్రత తగ్గుతుంది.
- సముద్ర అంతర్భాగం దాదాపుగా 3-6 కి.మీ. లోతు వరకు విస్తరించి ఉంటాయి.
- సముద్ర అంతర్భాగంను 4 భాగాలుగా విభజించారు.

**1. ఖండతీరపు అంచు (0-200మీ)** : ఈ ప్రాంతం భూభాగానికి, జలభాగానికి మధ్య సరిహద్దుగా ఉంటుంది. అతి పొడవైన ఖండతీరపు అంచు ఆర్కిటిక్ మహాసముద్రంలో సైబీరియా ప్రాంతం వద్ద కలదు. దీని మొత్తం పొడవు 1500 కి.మీ.
- ఈ ప్రాంతం నౌకా నిర్మాణానికి, చేపల వేటకు, పర్యాటక రంగానికి, చమురు అన్వేషణకు అనుకూలంగా ఉంటుంది.
- సముద్ర భూతలంలో దీని వాటా 7.6%

**2. ఖండతీరపు వాలు (200-3000మీ)** : ఈ ప్రాంతం ఖండాల యొక్క సరిహద్దులను తెలియజేస్తుంది.
- ఈ ప్రాంతంలోనే సముద్ర అగాధ ధరులు ఉంటాయి. (నదుల యొక్క నీరు వలన ఏర్పడ్తాయి)
  ఇవి సముద్ర అంతర్నిర్మాణంలో దీని వాటా 15%.

**3. సముద్ర మైదానాలు (3000-6000మీ) :**
- భూ ఉపరితలంపై కంటే సముద్ర అంతర్భాగంలో విశాలమైన మైదానాలు ఉంటాయి.
- సముద్ర మైదానాలపై ఉండే ఎత్తైన భూస్వరూపాలను రిడ్జ్ అంటారు.
- సముద్ర భూతలంలో దీని వాటా 76.2%

**అగాథాలు** : సముద్రంలో ఉండే లోతైన భూస్వరూపమే అగాథం.
ఉదా. : మెరియానా, ప్యూర్టోరికా, జావా ట్రెంచెస్.

**మహాసముద్రాల వివరణ :**

**1. పసిఫిక్ మహాసముద్రం** : అమెరికాల నుండి ఆసియాను, ఓషియానో (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, న్యూగినియా, పపువా)లను వేరు చేస్తుంది.

**2. అట్లాంటిక్ మహాసముద్రం** : అమెరికాల నుండి యూరప్, ఆఫ్రికాలను వేరుచేస్తుంది.

**3. హిందూ మహాసముద్రం** : ఆసియా దక్షిణ భాగం చుట్టూ విస్తరించి ఉంది. ఇది ఆఫ్రికా, ఆస్ట్రేలియాను వేరుచేస్తుంది.

**4. అంటార్కిటికా మహాసముద్రం** : అంటార్కిటికా ఖండం చుట్టూ విస్తరించి ఉంది. కొన్ని సందర్భాలలో ఈ మహాసముద్రాన్ని హిందూ అట్లాంటిక్, పసిఫిక్ మహాసముద్రాల కొనసాగింపు సముద్రంగా పిలుస్తారు.

**5. ఆర్కిటిక్ మహాసముద్రం** : ఖండాల ఉత్తరభాగం వెంట విస్తరించి ఉంది ఇది. కొన్ని సందర్భాలలో దీన్ని అట్లాంటిక్ మహాసముద్రంలో భాగంగా పరిగణిస్తారు.

**సముద్ర ప్రవాహాలు ఏర్పడటానికి కారణాలు :**

**1. అపకేంద్ర బలం** : భూమధ్యరేఖ వద్ద ఏర్పడే అపకేంద్రబలం వల్ల ఆ ప్రాంతంలోని నీరు పల్లపు ప్రాంతాల వైపు ప్రవహిస్తుంది.

**2. పవనాలు** : సముద్ర ఉపరితలంపై గంటకు 50 మైళ్ళ వేగంతో గాలులు వీచడం వలన సముద్రంలోని నీరు గంటకు 0.75 మైళ్ళ వేగంతో ప్రవహిస్తుంది.

**3. వర్షపాతం** : భూమధ్యరేఖ వద్ద కురిసే అధిక వర్షపాతం వలన ఆ ప్రాంతంలోని నీరు పల్లపు ప్రాంతాల వైపుగా ప్రవహిస్తాయి.

**4. సౌరశక్తి** : భూమధ్యరేఖ వద్ద అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆ ప్రాంతంలో ఉండే నీరు 8 సెం.మీ. మందం వరకు వ్యాకోచిస్తుంది. ఈ కారణం వలన ఈ ప్రాంతంలోని నీరు పల్లపు ప్రాంతాల వైపుకి ప్రవహిస్తుంది.

**సముద్ర శీతోష్ణస్థితి** : సముద్ర ఉపరితలంపై ఉండే శీతోష్ణస్థితిలో పెద్దగా మార్పులు ఉండవు. ఈ కొద్దిపాటి మార్పులే ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. పసిఫిక్ మహాసముద్రంపై ఏర్పడే కొద్దిపాటి మార్పులే భారతదేశ శీతోష్ణస్థితిని ప్రభావితం చేస్తుంది.

ఎల్‌నినో, లానినోలు పసిఫిక్ మహాసముద్రంపై ఏర్పడ్తాయి.

సముద్ర శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు : అక్షాంశాలు, సముద్ర ప్రవాహాలు, పవనాలు, కాలాలు, ఖండాల ఆకృతి.

సముద్ర ఉపరితలంపై ఉండే ఉష్ణోగ్రత -2 డిగ్రీల నుండి 29 డిగ్రీల సెంటీగ్రేడ్.

అగాథ ధరులు : ప్రపంచ ప్రసిద్ధి చెందిన అగాధధరి : అమెరికా - కొలరాడో (లేక) గ్రాండ్ కానియన్.
ఇది కొలరాడో నదిపై కలదు.
దీని మొత్తం పొడవు 466 కి.మీ., లోతు 1.6 కి.మీ., వెడల్పు 188 మీ. -29కి.మీ.

జలావరణం

**1. హిమానీ నదాలు, నదుల నీటి కోత ప్రక్రియలో ఏర్పడినవి?**
1. మహాసముద్ర మైదానాలు
2. మహాసముద్ర అగాథాలు
3. ఖండ తీరపు అంచు
4. ఖండ తీరపు వాలు

**2. క్రింది వాటిని జతపరుచుము**

| సముద్రం / సరస్సు | లవణీయత |
|---|---|
| 1. డాన్ జోన్ కొలను | ఎ. 440% |
| 2. రెట్బా సరస్సు | బి. 400% |
| 3. వాండా సరస్సు | సి. 350% |
| 4. బాల్టిక్ సముద్రం | డి. 10% |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-సి, 2-డి, 3-బి, 4-ఎ
4. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి

**3. క్రింది వాటిలో ఏవి అంతర్జాతీయ వాణిజ్యానికి సహజ రహదారులు అంటారు?**
1. విమాన మార్గాలు 2. భూ మార్గాలు
3. సముద్రాలు 4. కనుమ ప్రాంతాలు

**4. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) : సముద్ర ప్రవాహాలు ఏర్పడుటకు గల కారణం
కారణం (ఆర్) : ప్రపంచ పవనాలు, సముద్ర జల ఉష్ణోగ్రత, లవణీయతల సమానత్వం
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే, కాని (ఏ)కు (ఆర్) సరైన వివరణ కాదు.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఏ)కు (ఆర్) సరైన వివరణ
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు (ఆర్) నిజమైనది.

**5. మహాసముద్రాల ఉపరితల నీటిలో లవణీయతను ప్రభావితం చేసే అంశాలను గుర్తించండి.**
ఎ. సముద్రపు ప్రవాహాలు / తరంగాలు
బి. నీటిని ఇతర ప్రాంతాలకు తరలించే గాలులు
సి. ధృవ ప్రాంతాల్లో మంచు గడ్డ కట్టడం
డి. నీరు ఆవిరి కావడం, అవపాతం
1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**6. క్రింది వాటిని జతపరుచుము**
1. మహా సముద్ర మైదానాలు ఎ. 3000-6000మీ॥లోతు
2. ఖండ తీరపు వాలు బి. 200-3000 మీ॥లోతు
3. ఖండ తీరపు అంచు సి. 200 మీటర్ల లోతు
4. మహాసముద్ర అగాథాలుడి. 6 వేల మీటర్ల లోతు
1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
3. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
4. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

**7. క్రింది వాటిని వరుస క్రమంలో అమర్చండి.**
1. సముద్ర అగాథం, సముద్ర మైదానాలు, ఖండ తీరపు వాలు, ఖండతీరపు అంచు
2. ఖండతీరపు వాలు, ఖండతీరపు అంచు, సముద్ర అగాథం, సముద్ర మైదానాలు
3. ఖండతీరపు అంచు, ఖండతీరపు వాలు, సముద్ర అగాథం, సముద్ర మైదానాలు
4. ఖండతీరపు వాలు, ఖండతీరపు అంచు, సముద్ర మైదానాలు, అగాథాలు

**8. క్రింది వానిలో సరికాని జతను ఎంచుకొనుము.**
1. పసిఫిక్ మహాసముద్రం -ఛాలెంజర్ అగాథం
2. అరేబియా సముద్రం - సుంధా అగాథం
3. అట్లాంటిక్ మహాసముద్రం - ప్యూర్టోరికా అగాథం
4. హిందూ మహాసముద్రం - జావా అగాథం

**9. క్రింది వాటిని పరిశీలింపుము**
ప్రతిపాదన (ఎ) - డ్రిఫ్ట్ అనేది నిదానంగా ప్రవహించే ప్రవాహం
కారణం (ఆర్) - స్ట్రీమ్ అనేది వేగంగా ప్రవహించే ప్రవాహం
పై రెండు మహాసముద్రంలో ప్రవాహాలు.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**10. క్రింది వాటిలో సరియైన దానిని గుర్తించుము**
ఎ. వాన్ సరస్సు - టర్కి
బి. మృత సరస్సు - ఇజ్రాయిల్
సి. రెట్బా సరస్సు - సెనెగల్
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**జవాబులు :** 1)4, 2)1, 3)3, 4)2, 5)4, 6)1, 7)3, 8)2, 9)1, 10)4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

### గ్రూప్ ఆఫ్ 77 (జి-77)

**స్థాపన :** యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ & డెవలప్‌మెంట్ (యుఎన్‌సిటిఎడి) ముగింపులో జారీ చేయబడిన 77 అభివృద్ధి చెందుతున్న దేశాల సంయుక్త ప్రకటనపై సంతకం చేసిన వారిచే 15 జూన్, 1964లో గ్రూప్ ఆఫ్ 77 (జి-77), జెనీవాలో స్థాపించబడినది. ఇది ఐక్యరాజ్య సమితిలోని అభివృద్ధి చెందుతున్న దేశాల కూటమి.

- గ్రూప్ ఆఫ్ 77 (జి-77) సభ్యులు 134 దేశాలకు పెరిగినప్పటికీ, దాని చారిత్రక ప్రాముఖ్యత కారణంగా అసలు పేరు అలాగే ఉంచబడినది.
- అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న పేదరికం, అసమానతలు, వనరుల కొరత, అసమాన వాణిజ్య అవకాశాలు వంటి సమస్యలపై చర్చించ టానికి ఈ సదస్సును ఏర్పాటు చేసారు. సభ్యదేశాల సామూహిక ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు ఐక్యరాజ్య సమితిలో మెరుగైన ఉమ్మడి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు రూపొందించబడినది.

**జి-77 - లక్ష్యాలు :**

- పరస్పర ఆర్థికవృద్ధి మరియు ఆర్థికాభివృద్ధిని పెంచే దిశగా దాని సభ్యుల మధ్య ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడం.
- అంతర్జాతీయ వాణిజ్యం మరియు ఆర్థిక అంశాలలో పరస్పర సహకారం అందించడం.
- ఐక్యరాజ్య సమితి లక్ష్యాలకు అనుగుణంగా ఉమ్మడి అభివృద్ధికి పాటుపడడం.
- దక్షిణ-దక్షిణ సహకారాన్ని పెంపొందించడం జి-77 ప్రధాన లక్ష్యం.
- వాణిజ్యం మరియు ఫైనాన్స్ ద్వారా అంతర్జాతీయ ఈక్విటీని సృష్టించడం, సభ్య దేశాల ఆర్థిక మరియు సామాజిక పరిస్థితులను మెరుగుపరచడం, ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడానికి సామూహిక స్వావలం బనను ప్రోత్సహించడం జి-77 ప్రధాన లక్ష్యాలు.

**జి-77 విధానాలు :**

- ప్రపంచవ్యాప్త సంఘర్షణ మూలాలను తగ్గించడం ద్వారా అంతర్జాతీయ శాంతి, భద్రతను మెరుగుపరచడానికి ప్రపంచ నిరాయుధీకరణకు మద్ధతు ఇవ్వడం.
- జి-77, వారి సామూహిక స్వరాన్ని విస్తరించేందుకు ఇతర ప్రాంతీయ మరియు అంతర్జాతీయ సమూహాలతో సహకరించడం.
- అభివృద్ధి చెందుతున్న దేశాల స్వాతంత్రాన్ని పరిరక్షిస్తూ, ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహిస్తుంది.
- ఉమ్మడి ఆందోళన కలిగించే సమస్యలపై ఏకీకృత ఫ్రంట్‌ను నిర్మించడం మరియు సభ్యదేశాల మధ్య బంధాలను బలోపేతం చేయడం.

**జి-77 డిమాండ్లు :**

- న్యూ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఆర్డర్ (ఎన్ఐఇఓ)కు మద్ధతు ఇవ్వడం.
- అభివృద్ధి చెందుతున్న దేశాలకు వారి సహజ వనరులపై నియంత్రణ, మరింత అభివృద్ధి సహాయం, ముడి పదార్థాల సరసమైన ధరలకు ప్రయత్నిస్తుంది.
- అభివృద్ధి చెందిన దేశాల మార్కెట్‌లలో తమ ఉత్పత్తి వస్తువులను విక్రయించడానికి మెరుగైన అవకాశా లను అందించే వ్యవస్థను ఏర్పాటు చేయడానికి పాటు పడడం.

**జి-77 సభ్యులు :**

- జి-77లో మొత్తం 134 దేశాలు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్, అల్జీరియా, అర్జెంటీనా, బెనిన్, బొలీ వియా, బ్రెజిల్, చిలి, కొలంబియా, కాంగో, జమైకా, జోర్డాన్, కెన్యా, పెరూ, ట్రెనిడాడ్, టొబాగో మరియు చైనా సభ్యులు కొన్ని. 2020 నాటికి కింది దేశాలు మినహా మిగిలిన యుఎన్ సభ్యదేశాలు జి-77 లో ఉన్నాయి.
- అజర్ బైజాన్ మినహా కౌన్సిల్ ఆఫ్ యూరప్ సభ్యులు. తజకిస్థాన్ మినహా కామన్వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్, ఫ్రీ ట్రేడ్ ఏరియా సభ్యులు పలావ్, టువాలు
- ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ & డెవలప్‌మెంట్ సభ్యులు, దక్షిణ అమెరికాలోని దాని సభ్యులు మినహా.
- జి-77 నుండి కొన్ని దేశాలు తమ సభ్యత్వాన్ని ఉపసంహరించుకున్నాయి. అవి న్యూజిలాండ్, మెక్సికో, దక్షిణకొరియా, యుగోస్లేవియా, సైప్రస్, మాల్టా, పలావు మరియు రొమేనియా.

**జి-77 యొక్క కొన్ని కీలకాంశాలు :**

- గ్రూప్ ఆఫ్ 77 అనేది ఐక్యరాజ్యసమితిలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో అతిపెద్ద అంతర్ ప్రభుత్వ సంస్థ
- అనధికారిక సమూహం కావడంతో ఇది అధికారికంగా ఐక్యరాజ్యసమితి సంస్థలచే గుర్తించబడలేదు.
- జి-77 సభ్య దేశాల్లో భారత్ ఒకటి.
- జి-77, 1967లో స్థాపించబడిన మరియు ఆమోదించబడిన ఒక చార్టర్ ద్వారా మార్గనిర్దేశనం చేయబడింది.




**గ్రూప్ ఆఫ్ 77 (జి-77)**

- జి-77 ప్రపంచవ్యాప్తంగా కార్యాలయాలను కలిగి ఉంది. మరియు న్యూయార్క్‌లోని యుఎన్‌లో ప్రతి ఏటా సమావేశమవుతుంది.
- జి-77 సమూహంలో చైనా మినహా 134 మంది సభ్యులున్నారు. జి-77 చైనాను దాని సభ్యుడిగా పేర్కొన్నప్పటికీ, చైనా ప్రభుత్వం తనను తాను సభ్యునిగా పరిగణించదు. పైగా జి-77 సమూహానికి రాజకీయ మరియు ఆర్థిక సహాయాన్ని అందించే భాగస్వామి.
- జి-77 సభ్యులలో ఎక్కువగా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, ఓషియానియా, కరేబియన్‌ల నుండి ఉన్నారు.

**జి-77 విధులు :**

- వివిధ ప్రపంచ సమస్యలపై అభివృద్ధి చెందుతున్న దేశాల తరపున వాదించడం.
- యుఎన్ చర్చలలో నిర్మణయాత్మక ప్రక్రియలలో తన అభిప్రాయాలను తెలపడంలో సహాయపడడం.
- సాంకేతిక విజ్ఞానం, సమర్థవంతమైన వనరుల పంపిణీలో సభ్యదేశాలకు మద్ధతు ఇవ్వడం
- ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి సభ్యదేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని ప్రోత్సహించడం
- ఐక్యరాజ్యసమితి యొక్క స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించే క్రమంలో జి-77 తన మద్ధతును ప్రకటిస్తుంది.
- అభివృద్ధి చెందుతున్న దేశాల స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవటం
- ఉమ్మడి సమస్యల పోరుపై ఐక్యఫ్రంట్‌ను ఏర్పాటు చేయడం.
- అభివృద్ధి చెందుతున్న దేశాలు కలిసి పనిచేయడంలో సహాయపడడం.
- ప్రపంచ ఆర్థిక నిర్ణయాలలో బలమైన అభిప్రాయా లను కలిగి ఉండడం. స్థిరమైన అభివృద్ధిని సాధించడం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో సహాయపడడం.
- ఇది దక్షిణ దేశాలు తమ సమిష్టి ఆర్థిక ప్రయోజనాలను వ్యక్తీకరించడానికి, ప్రోత్సహించ డానికి ప్రాధాన్యత ఇస్తుంది.
- ఐక్యరాజ్యసమితి వ్యవస్థలలోని అన్ని ప్రధాన అంతర్జాతీయ ఆర్థిక సమస్యలపై వారి ఉమ్మడి చర్చల సామర్థ్యాన్ని పెంపొందించడానికి మార్గాలను అందిస్తుంది.

**జి-77, ఛైర్మన్ షిప్ :**

- జి-77 యొక్క సంస్థాగత నిర్మాణంలో అత్యున్నత రాజకీయ సంస్థ - ఛైర్మన్‌షిప్. ఇది ప్రాంతీయ ప్రాతిపదికన (ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా-పసిఫిక్, లాటిన్ అమెరికా మరియు కరేబియన్‌ల మధ్య) తిరుగుతుంది. అన్ని చాప్టర్‌లలో ఒక సంవత్సరం పాటు నిర్వహించబడుతుంది.

**జి-77 శిఖరాగ్ర సమావేశాలు :**

- అక్టోబరు 10-25, 1967లో అల్జీరియా రాజధాని అల్జీర్స్‌లో జి-77 మొదటి సమావేశం జరిగింది.
- ప్రతి ఏటా ఐక్యరాజ్యసమితి సమావేశాలతో పాటుగా జి-77 యొక్క వార్షిక సమావేశం నిర్వహించ బడుతుంది.
- ప్రతి సంవత్సరం, ప్రాంతీయ ప్రాతిపదికన ఒకే దేశానికి ఛైర్మన్‌షిప్ ఇవ్వబడుతుంది. అత్యున్నత అధికారం ఛైర్మన్‌షిప్ పొందిన దేశానికే ఉంటుంది.
- క్యూబా తర్వాత 2024 సంవత్సరానికి రిపబ్లిక్ ఆఫ్ ఉగాండా జి-77కి ఛైర్మన్‌గా ఉంది.

**జి-77 సౌత్ సమ్మిట్ :**

- సౌత్ సమ్మిట్ అనేది గ్రూప్ ఆఫ్ 77 యొక్క అత్యున్నత నిర్ణయాధికార సంస్థ. మొదటి మరియు రెండవ సౌత్ సమ్మిట్‌లు క్యూబాలోని హవానాలో 2000 సం.లో మరియు 2005 సం.లో ఖతార్‌లోని దోహాలో జరిగాయి.
- మూడవ సౌత్ సమ్మిట్ జనవరి, 2024లో ఉగాండాలోని కంపాలాలో ఎవరినీ వదిలి పెట్టవద్దు అనే థీమ్‌పై సమావేశమయ్యింది.
- మూడవ సౌత్ సమ్మిట్, ఇతర రంగాలలో వాణిజ్యం, పెట్టుబడి, స్థిరమైన అభివృద్ధి, వాతావరణ మార్పు, పేదరిక నిర్మూలన, డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై దక్షిణ-దక్షిణ సహకారాన్ని పెంపొందించడానికి గ్రూప్ ఆఫ్ 77, 134 మంది సభ్యులను ఒక చోట చేర్చింది.

**మూడవ సౌత్ సమ్మిట్ ముఖ్యాంశాలు :**

- పాలస్తీనా - ఇజ్రాయెల్ వివాదం యొక్క న్యాయమైన, శాంతియుత పరిష్కారం కోసం పిలుపునిచ్చాయి.
- పేదరిక నిర్మూలనను గొప్ప ప్రపంచ సవాలుగా భావించాయి. మరియు స్థిరమైన అభివృద్ధికి అనివార్యమైన అవసరంగా పునరుద్ఘాటించాయి.
- అంతర్జాతీయ ఆర్థిక నిర్మాణ సంస్కరణలతో వ్యవహరించడంలో యుఎన్ జనరల్ అసెంబ్లీ, ఎకనామిక్ & సోషల్ కౌన్సిల్ పాత్రను బలోపేతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెప్పడమైనది.

**ప్రాక్టీస్ బిట్స్ :**

**1. 2024 సంవత్సరానికి జి-77 హోస్ట్ ఎవరు?**
ఎ. రిపబ్లిక్ ఆఫ్ ఉగాండా బి. రిపబ్లిక్ ఆఫ్ గినియా
సి. క్యూబా డి. ఖతార్
జవాబు : ఎ
రిపబ్లిక్ ఆఫ్ గినియా 2021 సంవత్సరానికి న్యూయార్క్ లోని గ్రూప్ ఆఫ్ 77 ఛైర్మన్‌షిప్‌ను కలిగి ఉంది.

**2. జి-77 సమూహంలో ప్రస్తుతం ఎంతమంది సభ్యులున్నారు?**
ఎ. 144 బి. 154 సి. 124 డి. 134
జవాబు : డి

**3. జి-77 గురించిన కింది ప్రకటనలో ఏది వాస్తవం?**
ప్రకటన 1) ఇది 15 జూన్, 1964లో స్థాపించబడినది.
ప్రకటన 2) అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షిస్తూ ఉమ్మడి ఆందోళన కలిగించే సమస్యలపై ఏకీకృత ఫ్రంట్‌ను నిర్మించడం.
ప్రకటన 3) అనధికారిక సమూహం కావడంతో, ఇది అధికారికంగా ఐక్యరాజ్య సమితి సంస్థలచే గుర్తించబడలేదు.
ప్రకటన 4) భారత్ మరియు చైనా జి-77 యొక్క సహ వ్యవస్థాపకులు.
ఎ. 1 మరుయు 4 మాత్రమే సరైనవి
బి. 3 మరియు 4 మాత్రమే సరైనవి
సి. 1,2 మరియు 3 మాత్రమే సరైనవి
డి. పైవన్నీ సరైనవే. జవాబు : సి

**4. జి-77 గ్రూప్‌కు సంబంధించి, ఈ క్రింది ప్రకటనలను పరిగణించండి.**
1. భారతదేశం జి-77 సభ్యదేశాలలో ఒకటి.
2. జి-77 ఐక్యరాజ్య సమితిలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో అతిపెద్ద అంతర్-ప్రభుత్వ సంస్థ.
3. ప్రస్తుతం గ్రూప్ ఆఫ్ 77లో 77 అభివృద్ధి చెందుతున్న దేశాలు సభ్యులుగా ఉన్నాయి.
4. మొదటి సౌత్ సమ్మిట్ 2000 సం.లో క్యూబాలోని హవానాలో రెండవ సౌత్ సమ్మిట్ 2005లో ఖతార్‌లోని దోహాలో జరిగింది. వీటిలో సరైనది గుర్తించుము.

ఎ. 1 , 2 సరైనవి బి. 1,2, 3, 4 సరైనవి
సి. 3 , 4 సరైనవి డి. 2 ,3 సరైనవి
జవాబు : బి

**5. జి-77 ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?**
ఎ. జెనీవా బి. న్యూయార్క్
సి. కంపాలా డి. కొలంబియా
జవాబు : ఎ

**6. జి-77 యొక్క డిమాండ్లు ఏమిటి?**
ఎ. ముడి పదార్థాల సరసమైన ధర
బి. సహజ వనరులపై నిజమైన నియంత్రణ
సి. మెరుగైన అభివృద్ధి సహాయండి. పైవన్నీ
జవాబు : డి

**7. జి-77 యొక్క ప్రధాన లక్ష్యం.**
ఎ. సభ్యదేశాల ఆర్థిక ప్రయోజనాలను ప్రోత్సహించడం
బి. ఉమ్మడి సమస్యల పోరుపై ఐక్య ఫ్రంట్ ఏర్పాటు
సి. ఐక్యరాజ్యసమితిలో మెరుగైన ఉమ్మడి చర్చల సామర్థ్యాన్ని సృష్టించడం డి. పైవన్నీ
జవాబు : డి

**8. 2024లో ఉగాండాలో జరిగిన జి-77 యొక్క మూడవ సౌత్ సమ్మిట్ ప్రధాన థీమ్ ఏది?**
ఎ. దక్షిణ- దక్షిణ సహకారం
బి. భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం
సి. ఎవరినీ వదిలి పెట్టవద్దు
డి. ఒకే భూమి, ఒక కుటుంబం, ఒకే భవిష్యత్తు
జవాబు : సి

**9. న్యూ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఆర్డర్ (ఎన్ఐఇఓ) యొక్క ప్రధాన లక్ష్యం ఈ క్రింది వానిలో**
ఎ. స్వయం సహాయం
బి. దక్షిణ దక్షిణ సహకారం
సి. రుణ సంక్షోభం, చెల్లింపుల బ్యాలెన్స్‌లో అసమతుల్యత మొ॥వి నిర్వహించడం
డి. పైవన్నీ జవాబు : డి

**10. 2021 సంవత్సరానికి గ్రూప్ ఆఫ్ 77 కి ఛైర్మన్‌గా ఏ దేశం ఉంది?**
ఎ. అజర్ బైడన్
బి. రిపబ్లిక్ ఆఫ్ గినియా
సి. భారతదేశం
డి. యుగోస్లేవియా
జవాబు : బి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP JANUARY

(గత వారం తరువాయి...)

**44. ఇటీవల వార్తల్లో నిలిచిన ఉష్ణమండల తుఫాను అల్వారోతో సంబంధం ఉన్న ప్రాంతం ఏది?**
ఎ. ఆగ్నేయాసియా బి. మడగాస్కర్
సి. దక్షిణ అమెరికా డి. ఆస్ట్రేలియా

**45. ఇటీవల, ఏ రక్షిత ప్రాంతం అంతరించిపోతున్న హాగ్ డీర్ మొదటిసారిగా ఇక్కడ కనిపించిందని వార్తలను సృష్టిస్తోంది?**
ఎ. రాజాజీ టైగర్ రిజర్వ్
బి. సుందర్బన్స్ వన్యప్రాణుల అభయారణ్యం
సి. బందీపూర్ నేషనల్ పార్క్
డి. కాజిరంగా నేషనల్ పార్క్

**46. ఇటీవల జియోగ్రాఫికల్ ఇండికేషన్ (జిఐ) ట్యాగ్ పొందిన యాంట్ చట్నీ ఏ రాష్ట్రానికి చెందినది?**
ఎ. ఒడిషా బి. బీహార్
సి. గోవా డి. జార్ఖండ్

**47. 2024లో యునెస్కో యొక్క ప్రపంచ వారసత్వ కమిటీ 46వ సెషన్కు ఏ దేశం ఆతిథ్యమిచ్చింది? మరియు అధ్యక్షుడిగా ఉంది?**
ఎ.యుకె బి. చైనా
సి. భారతదేశం డి. నేపాల్

**48. 2023 స్కైట్రాక్స్ ప్రతిష్టాత్మక అవార్డుల ప్రకారం ఏ విమానాశ్రయం 2023 సంవత్సరానికి ప్రపంచంలోనే అత్యుత్తమ విమానాశ్రయంగా ఎంపికైంది?**
ఎ. సింగపూర్ యొక్క చాంగి విమానాశ్రయం
బి. హమద్ అంతర్జాతీయ విమానాశ్రయం, ఖతార్
సి. ఇంచియాన్ అంతర్జాతీయ విమానాశ్రయం
డి. ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, న్యూఢిల్లీ

**49. డిఫెన్స్ రీసెర్చ్ & డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డిఓ) ఇటీవల ప్రారంభించిన అసాల్ట్ రైఫిల్ పేరు ఏమిటి?**
ఎ. అగ్ని బి. నిర్భయ్
సి. ఉగ్రామ్ డి. తేజస్

**50. చందాబి పండుగ, ఇటీవల వార్తల్లో కనిపించింది. భారతదేశంలోని ఏ రాష్ట్రంలో జరుపుకుంటారు?**
ఎ. అస్సాం బి. గోవా
సి. కేరళ డి. మణిపూర్

**51. ఈక్వెస్ట్రియన్ స్పోర్ట్స్ కోసం అర్జున అవార్డును అందుకున్న మొదటి భారతీయ మహిళ ఎవరు?**
ఎ. పి.వి. సింధు బి. మేరీకోమ్
సి. సైనా నెహ్వాల్ డి. దివ్యకృతి సింగ్

**52. 2024 జనవరి 10 నుండి 18వ తేదీ వరకు స్టార్టప్ ఇండియా ఇన్నోవేషన్ వీక్ 2024ను నిర్వహించ దానికి ఏ ప్రభుత్వ విభాగం బాధ్యత వహిస్తుంది?**
ఎ. ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ
బి. పరిశ్రమ మరియు అంతర్గత వాణిజ్య ప్రమోషన్ విభాగం (డిపిఐఐటి)
సి. ఆర్థిక సేవల విభాగం
డి. భారీ పరిశ్రమల శాఖ

**53. స్వమిత్వ స్కీమ్ ద్వారా భూ పరిపాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఇనిషియేటివ్స్ కోసం ఇన్నోవేషన్ శాండ్బాక్స్ ప్రదర్శనలో ఏ మంత్రిత్వ శాఖ ప్రతిష్టాత్మకమైన 1వ బహుమతిని పొందింది?**
ఎ. పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ
బి. ఆర్థిక మంత్రిత్వ శాఖ
సి. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
డి. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**54. భారతదేశం యొక్క 43వ అంటార్కిటిక్ యాత్రలో ఏ రెండు దేశాల శాస్త్రవేత్తలు చేరారు?**
ఎ. సింగపూర్ మరియు మారిషస్
బి. బంగ్లాదేశ్ మరియు భూటాన్
సి. మారిషస్ మరియు బంగ్లాదేశ్
డి. నేపాల్ మరియు మయన్మార్

**55. 2024 హెన్లీ పాస్పోర్ట్ ఇండెక్స్ ప్రకారం, భారతదేశం ర్యాంక్ ఎంత?**
ఎ. 83వ బి. 80వ
సి. 82వ డి. 90వ

**56. తీర్థయాత్రల వద్ద పరిశుభ్రతను పెంపొందించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇటీవల ఏ కార్యక్రమాన్ని ప్రారంభించారు?**
ఎ. క్లీన్ తీర్థయాత్ర ప్రాజెక్ట్
బి. స్వచ్ఛ మందిర్ ప్రచారం
సి. స్వచ్ఛ భారత్ ఇనిషియేటివ్
డి. పవిత్ర సైట్ పరిశుభ్రత కార్యక్రమం

**57. ఇటీవల ఏ ప్రింటింగ్ ప్రెస్ మోదీ : ఎనర్జైజింగ్ ఎ గ్రీన్ ఫ్యూచర్ అనే పుస్తకాన్ని ప్రచురించింది?**
ఎ. పెంటగాన్ ప్రెస్
బి. పెంగ్విన్ రాండమ్ హౌస్
సి. ఎక్సీ ప్రింటింగ్ ప్రెస్
డి. హార్పర్ కొల్లిన్స్ పబ్లిషర్స్

**58. ఉన్నత విద్యాసంస్థల్లో మానవీయ విలువలు మరియు వృత్తిపరమైన నీతిని పెంపొందించడానికి భారత దేశంలోని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) జారీ చేసిన మార్గదర్శకం పేరు ఏమిటి?**
ఎ. ఉత్సాహ్ బి. నెప్ సారథి
సి. మూల్యప్రవః 2.0 డి. దీక్ష



**59. రైల్వే బోర్డు కార్యదర్శిగా ఇటీవల ఎవరు నియమితు లయ్యారు?**
ఎ. అరుణా నాయర్ (ఐఆర్పిఎస్)
బి. అరుణ్ కుమార్ (ఐపిఎస్)
సి. ప్రీతిసింగ్ (ఐపిఎస్)
డి. స్వాతిశర్మ (ఐఎఎస్)

**60. సదరన్ నేవల్ కమాండ్ లో చీఫ్ ఆఫ్ స్టాఫ్ పదవిని ఇటీవల ఎవరు స్వీకరించారు?**
ఎ. అడ్మిరల్ నవీన్ కుమార్
బి. వైస్ అడ్మిరల్ అర్జున్ సింగ్
సి. కమోడోర్ ప్రియా రంజన్ శర్మ
డి. రియర్ అడ్మిరల్ ఉపల్ కుండు

**61. ఇటీవల నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు మరియు డిప్లొమా హోల్డర్లకు ఆర్థిక సహాయం అందించడానికి కర్ణాటక ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రారంభించింది?**
ఎ. యువ నిధి పథకం
బి. యువత అభివృద్ధి కోసం రాష్ట్ర కార్యక్రమం
సి. కౌశల్ వికాస్ పథకం
డి. యువశక్తి పథకం

**62. ఇటీవల భారతదేశంలోని ఏ నగరంలో అంతర్జాతీయ ఒంటెల పండుగ ప్రారంభమైనది?**
ఎ. జైసల్మేర్, రాజస్థాన్ బి. కచ్, గుజరాత్
సి. ఇండోర్, మధ్యప్రదేశ్ డి. బికనీర్, రాజస్థాన్

**63. కుంభమేళా తర్వాత భారతదేశంలో రెండవ అతిపెద్ద జాతర అయిన గంగా సాగర్ మేళాను భారత దేశంలోని ఏ రాష్ట్రంలో జరుపుకుంటారు?**
ఎ. మిజోరాం బి. పశ్చిమబెంగాల్
సి. గోవా డి. కర్ణాటక

**64. భారతదేశంలోని ఏ బ్యాంక్ గ్రీన్ రూపాయి టర్మ్ డిపాజిట్ను ప్రవేశపెట్టింది?**
ఎ. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యస్బిఐ)
బి. హెచ్డిఎఫ్సి బ్యాంక్ సి. ఐసిఐసిఐ బ్యాంక్
డి. ఇండియన్ బ్యాంక్

**65. పిఎమ్-ఇ-బస్ సేవా పథకానికి ఏ మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది?**
ఎ. గృహ & పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
బి. వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ
సి. గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
డి. రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ

**66. ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న పుంగనూరు ఆవు భారతదేశంలో ఏ రాష్ట్రానికి చెందినది?**
ఎ. కేరళ బి. తమిళనాడు
సి. ఆంధ్రప్రదేశ్ డి. మిజోరాం

**67. ఇటీవల వార్తల్లో నిలిచిన అస్త్ర క్షిపణి ఏ రకమైన క్షిపణి?**
ఎ. ఎయిర్-టు-ఎయిర్ క్షిపణి
బి. సర్ఫేస్-టు-ఉపరితల క్షిపణి
సి. ఎయిర్-టు-సర్ఫేస్ క్షిపణి
డి. ఉపరితలం నుండి గగనతలానికి ప్రయోగించే క్షిపణి

**68. భారతదేశంలో ఇండియన్ ఆర్మీ డే ని ఏ తేదీన జరుపుకుంటారు?**
ఎ. 16 జనవరి బి. 14 జనవరి
సి. 12 జనవరి డి. 15 జనవరి

**69. ఇటీవల భౌగోళిక సూచిక (జిఐ) ట్యాగ్ పొందిన కచ్ఛి ఖరేక్ (తేదీలు) ఏ రాష్ట్రానికి చెందినది?**
ఎ. ఆంధ్రప్రదేశ్ బి. గుజరాత్
సి. గోవా డి. బీహార్

**70. ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న సినోమిక్రురస్ గోరే ఏ జాతికి చెందినది?**
ఎ. ఒక పాము బి. చేప
సి. కప్ప డి. పక్షి

**71. ఇటీవల వార్తల్లో కనిపించిన జెంటూ పెంగ్విన్ (ఐయుసిఎన్) స్థితి ఏమిటి?**
ఎ. ప్రమాదంలో ఉంది
బి. తక్కువ ఆందోళన సి. దుర్బలమైనది
డి. తీవ్రంగా ప్రమాదంలో ఉంది.

**72. 2030 నాటికి ప్రమాద మరణాలను తగ్గించాలని ప్రభుత్వం ఏ లక్ష్యాన్ని నిర్దేశించింది?**
ఎ. 50% బి. 40%
సి. 60% డి. 30%

**73. ఫాస్ట్ ట్యాగ్, ఇటీవల వార్తల్లో కనిపించింది. కింది వాటిలో ఏ టెక్నిక్స్ కై ఇది పనిచేస్తుంది?**
ఎ. వైఫై ఫ్రీక్వెన్సీ గుర్తింపు
బి. ఇన్ఫ్రారెడ్ ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్
సి. రేడియో ఫ్రీక్వెన్సీ గుర్తింపు
డి. ఎలక్ట్రికల్ ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్

**74. ఇటీవల వార్తల్లో కనిపించే ఫార్సీ (పర్షియన్) ఏ దేశ అధికార భాష?**
ఎ. ఇరాన్ బి. ఇరాక్
సి. ఆఫ్ఘనిస్తాన్ డి. దక్షిణాఫ్రికా

**75. భారతదేశంలో నేషనల్ స్టార్టప్ డేని ఏ తేదీన జరుపుకుంటారు?**
ఎ. 11 జనవరి బి. 17 జనవరి
సి. 16 జనవరి డి. 16 ఫిబ్రవరి

**76. వార్తల్లో నిలిచిన పనామా కెనాల్ ఏ రెండు మహాసముద్రాలను కలుపుతుంది?**
ఎ. అట్లాంటిక్ మహాసముద్రం & పసిఫిక్ మహాసముద్రం
బి. అట్లాంటిక్ మహాసముద్రం & హిందూ మహా సముద్రం
సి. హిందూ మహాసముద్రం & ఆర్కిటిక్ మహాసముద్రం
డి. పసిఫిక్ మహాసముద్రం & ఆర్కిటిక్ మహాసముద్రం

**77. ఇటీవల వార్తల్లో కనిపించే పారామైరోథెసియం ఇండికం అంటే ఏమిటి?**
ఎ. పుష్పించే మొక్క బి. ఫైటోపాథోజెనిక్ ఫంగస్
సి. హెర్బిసైడ్ నిరోధక పంట డి. సముద్రజాతులు

**78. ఇటీవల సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ ని స్థాపించడానికి తెలంగాణ ఏ సంస్థతో కలిసి పనిచేసింది?**
ఎ. ప్రపంచ బ్యాంకు బి. ప్రపంచ వాణిజ్య సంస్థ
సి. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్
డి. అంతర్జాతీయ ద్రవ్యనిధి

**79. జపనీస్ యెన్ డినామినేటెడ్ గ్రీన్ బాండ్లను ఇటీవల ఏ సంస్థ జారీ చేసింది?**
ఎ. రెక్ లిమిటెడ్ బి. అంతర్జాతీయ ద్రవ్యనిధి
సి. ప్రపంచ బ్యాంక్
డి. జపాన్ గ్రీన్ ఫైనాన్స్ ఆర్గనైజేషన్

**80. ఇటీవల 2022కి సంబంధించి ఇండియన్ స్టార్టప్ ఎకో సిస్టమ్ ర్యాంకింగ్లో బెస్ట్ పెర్ఫార్మర్ గా ఏ రాష్ట్రం ర్యాంక్ పొందింది?**
ఎ. తమిళనాడు బి. బీహార్
సి. మణిపూర్ డి. రాజస్థాన్

**81. మహతారీ వందన యోజనను ఇటీవల ఏ రాష్ట్రం ప్రారంభించింది?**
ఎ. ఛత్తీస్గఢ్ బి. మధ్యప్రదేశ్
సి. ఉత్తర ప్రదేశ్ డి. బీహార్

**82. ఇటీవల వార్తల్లో పేర్కొన్న కనత్ వ్యవస్థ అంటే ఏమిటి?**
ఎ. ఆధునిక నీటిపారుదల సాంకేతికత
బి. పురాతన నీటి సరఫరా వ్యవస్థ
సి. పురాతన పన్నుల వ్యవస్థ
డి. పురాతన హార్వెస్టింగ్ పద్ధతి

**83. మత్స్యకారుల కోసం రెండవ తరం డిస్ట్రెస్ అలర్ట్ ట్రాన్స్మిటర్లు ఏ సంస్థ అభివృద్ధి చేసింది?**
ఎ. భారతదేశ వాతావరణ శాఖ
బి. మినిస్ట్రీ ఆఫ్ ఎర్త్ సైన్సెస్
సి. డిఆర్డిఓ డి. ఇస్రో

**84. ద్వైపాక్షిక సిరీస్ కోసం ఐసిసి ద్వారా మొదటి మహిళా న్యూట్రల్ అంపైర్ గా ఎవరు నియమితులయ్యారు?**
ఎ. న్యూ రెడ్ఫార్న్ బి. నిదా దార్
సి. శివానీ మిశ్రా డి. మేరీ వాల్డ్రాన్

**85. ఇటీవల వార్తలలో చూసిన చాంగ్ఇ-6 మిషన్ ఏ దేశంతో అనుసంధించబడినది?**
ఎ. చైనా బి. భారతదేశం
సి. రష్యా డి. ఉక్

**జవాబులు :**
61)ఎ, 62)డి, 63)బి, 64)ఎ, 65)ఎ, 66)సి, 67)ఎ, 68)డి, 69)బి, 70)ఎ, 71)బి, 72)ఎ, 73)సి, 74)ఎ, 75)సి, 76)ఎ, 77)బి, 78)సి, 79)ఎ, 80)ఎ, 81)ఎ, 82)బి, 83)డి, 84)ఎ, 85)ఎ



Dr. P. Harish, Director
Perfect Academy,
Hyderabad

# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CODING-DECODING

(గత వారం తరువాయి...)

**12.** ఒక కోడ్ భాషలో MACHINE ను 19-7-9-14-15 -20-11 గా రాస్తే అదే భాషలో DANGER ను ఏ విధంగా రాస్తారు?

జవాబు : MACHINE లో

M --> 13+6=19

A --> 1+6=7

C --> 3+6=9

H --> 8+6=14

I --> 9+6=15

N --> 14+6=20

E --> 5+6=11

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| M | A | C | H | I | N | E |
| 19 | 7 | 9 | 14 | 15 | 20 | 11 |
| S | G | I | N | O | T | K |

ఇక్కడ MACHINE లో ప్రతి లెటర్ కి +6 తీసుకుంటే కోడింగ్ భాషలో SGINOTK గా రాయవచ్చు. ఇదే విధంగా DANGER కోడింగ్ భాషలో రాయగా

D --> 4+6=10 --> J

A --> 1+6=7 --> G

N --> 14+6=20 -->T

G --> 7+6=13 --> M

E --> 5+6=11 --> K

R --> 18+6=24 -->X

DANGER --> 10-7-20-13-11-24 గా రాయవచ్చు. లేదా లెటర్ కోడింగ్‌లో ఇలా రాయవచ్చు.

DANGER --> JGTMKX గా రాస్తారు.

**17.** ఒక కోడ్ భాషలో MENTAL ను LNDFMO-SUZBKM గా రాస్తే అదే కోడ్ భాషలో TEST ను ఏ విధంగా రాస్తారు?

జవాబు : కోడ్ భాషలో MENTAL ను అంకెలలో కోడ్ చేయాలి.

M - 13

E - 5

N - 14

T - 20

A - 1

L - 12

కాని కోడింగ్‌లో లెటర్స్ ఇలా రాసారు.

LNDFMOSUZBKM ఇందులో letter numbers before subtract -1 and after adding +1 తో కోడింగ్ చేయాలి.

MENTAL అనే పదానికి -1 and +1 తో కోడింగ్ చేయాలి.

M(13) --> 13-1 = 12 --> L

--> 13+1 = 14 --> N

ఇందులో M--> L,N

ఇదే విధంగా మిగిలిన లెటర్స్‌కి కోడింగ్ చేయాలి.

E (5) --> 5-1=4-->D

--> 5+1 = 6 --> F ఇందులో E --> D, F

N(14) --> 14-1=13-->M

--> 14+1=15--> O ఇందులో N-->M,O

T(20)--> 20-1=19--> S

--> 20+1=21--> U ఇందులో T--> S,U

A(1) --> 1-1=0--> Z

--> 1+1 = 2--> B; ఇందులో A-->Z,B

L(12) --> 12-1=11--> K

-->12+1=13--> M; ఇందులో L--> K,M

చివరగా Letter coding before and after చేయగా ఇలా రాస్తారు.

M --> L, N

E --> D, F

N --> M, O

T --> S, U

A --> Z, B

L --> K, M

MENTAL --> LNDFMOSUZBKM

ఇదేవిధంగా TEST ను before -1 మరియు after +1 తో కోడింగ్ చేయగా

T(20) --> 20-1= 19 -->S

--> 20+1=21 --> U, ఇందులో T కి --> S,U

E(5) --> 5-1=4 --> D

--> 5+1=6 --> F, ఇందులో E కి --> D, F

S(19) --> 19-1=18 --> R

--> 19+1=20 --> T, ఇందులో S కి --> R, T

T(20) --> 20-1= 19 -->S

--> 20+1=21 --> U, ఇందులో T కి --> S,U

చివరగా letter coding before and after చేయగా ఇలా రాయవచ్చు.

T --> S,U

E --> D,F

S --> R,T

T --> S,U

Now coding of TEST --> SUDFRTSU

18. ఒక కోడ్ భాషలో BODY ని APCZ గా రాస్తే, అదే భాషలో DELHI ని ఏ విధంగా రాస్తారు?

జవాబు :

ఇచ్చిన లెటర్స్‌కి కోడింగ్ అంకెలలో రాయగా

B = 2-1 = 1 --> A

O = 15+1 = 16-->P

D = 4-1 = 3-->C

Y=25+1=26-->Z

ఇదే విధంగా DELHI

D = 4-1=3-->C

E = 5+1=6-->F

L = 12-1=11-->K

H = 8+1=9-->I

I = 9-1=8 --> H

DELHI --> CFKIH

**19.** ఒక రహస్య సమాచారములో DEED ను 14గా కోడ్ చేయగా READ ను ఏ విధంగా కోడ్ చేస్తారు?

జవాబు :

DEED =14 ఇందులో లెటర్స్‌ను అంకెలలో రాయగా

D = 4

E = 5

E = 5

D = 4

DEED = 18-4=14


ఇందులో letters total-number of letters చేయాలి. ఇదే విధంగా

READ ను అంకెలలో రాస్తే

R=18

E=5

A=1




D=4

READ = 18+5+1+4=28

READ=28-4=24

**20.** ఒక కోడ్ భాషలో EMPLOYMENT అనేది 139 అయితే POVERTY అనేది ఏమవుతుంది?

జవాబు :

EMPLOYMENT-->139 ఇందులో లెటర్స్‌ను అంకెలలో కోడ్ చేయాలి.

E = 5

M = 13

P = 16

L = 12

O = 15

Y = 25

M = 13

E = 5

N = 14

T = 20

లెటర్స్‌కి ఇచ్చిన కోడింగ్ అంకెలను మొత్తము కూడాలి.

EMPLOYMENT = 5+13+16+12+15+25+13+5+14+20=139

ఇదే విధంగా POVERTY అనే పదానికి కోడింగ్ అంకెలలో రాయాలి.

P = 16

O = 15

V = 22

E = 5

R = 18

T = 20

T = 25

లెటర్స్‌కి ఇచ్చిన కోడింగ్ అంకెలు మొత్తము కూడాలి.

POVERTY = 16+15+22+5+18+20+25 =121

**21.** ఒక కోడ్ భాషలో BOY అనేది 42 అయితే GIRL ఎంత?

జవాబు :

BOY-->42

ఇచ్చిన లెటర్స్ కోడింగ్‌లో అంకెలను రాయగా

B = 2

O = 15

Y = 25

BOY = 2+15+25=42

ఇదే విధంగా GIRL కి కోడింగ్ రాయాలి.

G = 7

I = 9

R = 18

L = 12

లెటర్స్‌కి కోడింగ్ ఇచ్చిన అంకెలను మొత్తం కూడాలి.

ఇపుడు GIRL = 7+9+18+12=46

22. ఒక కోడ్ భాషలో COLLEGE ని 59గా రాస్తే, SCHOOL ని ఎలా రాస్తారు?

జవాబు : COLLGEGE - 59.

ఇందులో లెటర్స్‌కి కోడింగ్ అంకెలలో రాయగా

C --> 3

O --> 5

L --> 12

L --> 12

E --> 5

G --> 7

E --> 5

COLLEGE = 3+15+12+12+5+7+5=59

ఇదే విధంగా

SCHOOL ని కోడింగ్ అంకెలలో రాయగా

S --> 19

C --> 3

H --> 8

O --> 15


O --> 15

L --> 12

SCHOOL = 9+3+8+15+15+12=72

అవుతుంది.

Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering
College, Angallu.



**ఆగస్టు చివరి వారంలో డీఎస్సీ ఫలితాలు**

తెలంగాణలో జులై 18వ తేదీన ప్రారంభమైన డీఎస్సీ పరీక్షలు ఆగస్టు 5 ముగిశాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖ ఫలితాలకు సంబంధించిన ప్రక్రియపై దృష్టి పెట్టింది. సెప్టెంబర్ 5 కల్లా టీచర్ల నియామకం పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఆగస్టు 5వ తేదీతో డీఎస్సీ పరీక్షలు ముగిసిన వెంటనే ప్రాథమిక కీ లను విడుదల చేసి, అభ్యర్థుల నుంచి అభ్యంతరాలను స్వీకరించి.. ఆ తర్వాత తుది కీని ప్రకటిస్తారు. అనంతరం జనరల్ ర్యాకింగ్ లిస్టును విడుదల చేసి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించి, నియామక పత్రాలు అందజేస్తారు. ఆగస్టు చివరి వారంలోపే ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. మొత్తం 11,062 టీచర్ల పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయగా 2,79, 966 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 727 భాషా పండితులు, 182 పీఈటీలు, 6,508 ఎస్జీటీలు, స్పెషల్ ఎడ్యు కేషన్ 220స్కూల్ అసిస్టెంట్లు, 796 ఎస్జీటీ పోస్టులు ఉన్నాయి.

**ట్రిపుల్ ఐటీలలో ఫేజ్- 2 కౌన్సెలింగ్**

ఆంధ్రప్రదేశ్‌లోని రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లలో 6 ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ కోర్సులో ప్రవేశానికి సంబంధించి సెకండ్ ఫేజ్‌కు అర్హులైన అభ్యర్థుల జాబితా విడుదలైంది. ఇడుపుల పాయ, ఒంగోలు, నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌లలో ఈడబ్ల్యూఎస్ కోటాతో కలిపి 4,400 సీట్లకుగాను మొదటి దఫాలో 38,355 మంది దరఖాస్తు చేశారు. నాలుగు క్యాంపస్ లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహిస్తారు.

క్యాంపస్‌ల మార్పు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక వివరాలు https://www.rgukt.in వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

ఫేజ్- 2 కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు కాల్ లెటర్‌ను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తాజాగా విడుదలైన జాబితాలో ఎంపికైన విద్యార్థులు తదుపరి ప్రక్రియ అయిన సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరు కావాలి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**జూలై 29 - ఆగస్టు 4**

- అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా కమలాహారిస్ పేరు ఖరారైంది.
- హమాస్ రాజకీయ విభాగం చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యకు గురయ్యారు.
- వెనిజువెలా అధ్యక్ష ఎన్నికల్లో నికోలస్ మదురో మళ్లీ గెలుపొందారు.
- బంగ్లాదేశ్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్లలో దాదాపు 100 మంది మరణించారు. ఈ క్రమంలో ప్రభుత్వం సాయంత్రం 6 గంటల నుంచి దేశవ్యాప్తంగా కర్ఫ్యూ ప్రకటించింది.
- జపాన్‌లోని టోహో యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన పరిశోధకులు. ఒక చిన్న రక్త పరీక్షతో పురుషుల్లో సంతాన లేమి (వంధ్యత్వం) సమస్యను గుర్తించవచ్చని కనుగొన్నారు.
- భారత్‌లో విస్తరిస్తున్న డిజిటల్ విప్లవాన్ని ఐక్యరాజ్య సమితి ప్రశంసించింది. దీని ద్వారా గత ఐదారేళ్లలో భారత ప్రభుత్వం 80 కోట్ల మంది ప్రజలను కేవలం స్మార్ట్‌ఫోన్ల వాడకం ద్వారా పేదరికం నుంచి బయట పడేసిందని ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ (యూఎన్‌జీఏ) అధ్యక్షుడు డెన్నిస్ ఫ్రాన్సిస్ పేర్కొన్నారు. భారత్‌లోని గ్రామీణ ప్రాంతాలకు బ్యాకింగ్ సేవలను విస్తరించడంపై హర్షం వ్యక్తం చేశారు.
- టిబెట్ భాషలోని కంటెంట్‌ని నిషేధిస్తూ చైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫాం తీసుకున్న నిర్ణయంపై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టిబెట్ల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.
- ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన జపాన్‌ని జనాభా సమస్య తీవ్రంగా వేధిస్తోంది. జపాన్‌లో వరుసగా 15వ ఏడాది జపాన్‌లో జనాభా తగ్గింది. 2023లో దేశ జనాభాలో జపనీయుల సంఖ్య 5.50లక్షల వరకు తగ్గింది.
- పారిస్ ఒలింపిక్స్‌లో భారత యువ షూటర్ స్వప్నిల్ కుశల్ 50 మీటర్ల మెన్స్ 3 పొజిషన్ షూటింగ్‌లో కాంస్యం సాధించాడు.
- పారిస్‌లో భారత్‌కు తొలి పతకాన్ని అందించిన మను భాకర్ 10 మీటర్ల ఎయిర్‌పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ సరభ్‌జ్యోత్ సింగ్‌తో కలిసి కాంస్యం నెగ్గింది.

## రాష్ట్రీయం

**జూలై 29 - ఆగస్టు 4**

- ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నృత్య కళాకారిణి యామినీ కృష్ణమూర్తి (84) ఆగస్టు 3న కన్నుమూశారు. 1940 డిసెంబర్20న ఆంధ్రప్రదేశ్‌లోని ప్రస్తుత అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఆమె జన్మించారు. భరతనాట్యం, కూచిపూడి నృత్యంలో ప్రపంచ వ్యాప్తంగా భారత దేశ కీర్తిని వ్యాపింప చేశారు. మోహినీగా, సత్యభామగా, ఉషగా, శశిరేఖగా ఆమె అనేక నృత్యరూపకాల్లో పలు పాత్రలతో ఆకట్టుకున్నారు.
- వర్గల్‌లోని ప్రసిద్ధ సరస్వతీ క్షేత్రంలో పూర్వయుగ సంస్కృతులను తెలిపే రాతిచిత్రాల తావులు ఉన్నట్టు కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు హరగోపాల్ తెలిపారు.
- హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ బయోలాజికల్-ఈ లిమిటెడ్ నోవెల్ ఓరల్ పోలియో వ్యాక్సిన్ టైప్ 2 కి ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు లభించింది.
- విశాఖపట్నం పోర్టుకు 300 మీటర్ల పొడవు అతిపెద్ద నౌక ఎంవీ హహైన్ వచ్చింది. ఈ న్యూ కాసిల్ మాక్స్ లైన్ స్థాయి నౌక ఇప్పటి వరకు భారతీయ పోర్టులకు వచ్చిన అతిపెద్ద సరుకు రవాణా నౌక అని విశాఖ పోర్టు అధికారులు చెబుతున్నారు.





## జాతీయం

**జూలై 29 - ఆగస్టు 4**

- ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకానమిస్ట్స్ సదస్సులో ప్రధాని మోదీ మాట్లాడారు. సమగ్ర వ్యవసాయ విధానంపై 2024-25 కేంద్ర బడ్జెట్‌లో దృష్టి పెట్టినట్లు ప్రధాని మోదీ తెలిపారు.
- గతంలో ఇండియాలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎకానమిస్ట్స్ సదస్సు నిర్వహించినప్పుడు, అప్పుడే భారత్ స్వతంత్ర్యాన్ని సాధించిందని, ఆ సమయంలో దేశం వ్యవసాయ, ఆహార భద్రత సవాళ్లను ఎదుర్కొన్నదన్నారు. ఇప్పుడు భారత్ ఆహార మిగులు దేశంగా మారిందని ప్రధాని మోదీ తెలిపారు. పాలు, పప్పు దినుసులు, మసాలాలు ఉత్పత్తి చేయడంలో భారత్ నెంబర్‌వన్‌గా, ఆహార ధాన్యాలు, పండ్లు, కూరగాయలు, దూది, చక్కెర, టీ పొడి ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఓ దశలో భారత ఆహార భద్రత విషయంలో ప్రపంచం ఆందోళన చెందినదని, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆహారభద్రత, పౌష్టికార భద్రతకు సంబంధించిన సమస్యలకు పరిష్కారాలు ఇస్తోందని మోదీ చెప్పారు.
- 'భారత్‌లో ఏటా 30 నుంచి 40 లక్షల మంది ప్రజలు పాము కాటుకు గురవుతున్నారు. అందులో 50వేల మంది మరణిస్తున్నారు. ఇది ప్రపంచలోనే అత్యధికం' అని లోక్‌సభలో చర్చ సందర్భంగా బీహార్ రాష్ట్రం సరన్ ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూడీ అన్నారు



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అధ్యక్షతన రెండు రోజుల పాటు నిర్వహించే గవర్నర్ల సదస్సు న్యూఢిల్లీలో ఆగస్టు 2న ప్రారంభమైంది.
- తమిళనాడులోని సేలం, మల్లమూపంబట్టిలో ఏలియన్స్‌కు ఓ గుడిని నిర్మించారు.
- అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి(ఐఎస్ఎస్) వెళ్లేందుకు గానూ చేపట్టనున్న ఇండో-యూఎస్ మిషన్‌కు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లాను ఎంపిక చేశారు.
- చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యుల సుప్రీం ధర్మాసనం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు ఓకే చెప్పింది.
- యూపీఎస్సీ నూతన చైర్‌పర్సన్‌గా మాజీ ఆరోగ్య కార్యదర్శి ప్రీతి సుదాన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె యూపీఎస్సీ సభ్యురాలిగా ఉన్నారు.
- ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా రామెన్ దేకా ప్రమాణస్వీకారం చేశారు. ఆ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ రమేశ్ సిన్హా ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు.
- మణిపూర్ గవర్నర్‌గా లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య ప్రమాణస్వీకారం చేశారు.
- చట్ట విరుద్ధ మతమార్పిడి (సవరణ బిల్లు) 2024కు ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. శిక్షలను మరింత పెంచారు. మోసపూరితంగా, బలవంతపు మతమార్పిళ్లకు పాల్పడితే జీవితఖైదు విధిస్తారు.
- తమిళనాడులో మాతాశిశు మరణాలు సున్నాగా నమోదైనట్టు తమిళనాడు ప్రభుత్వ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి సుప్రియా సాహు చెప్పారు.
- భారతదేశంలో గవర్నర్ల వ్యవస్థపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీవీ నాగరత్న కీలక వ్యాఖ్యలు చేశారు. గవర్నర్లు చేయాల్సిన పనులు కాకుండా చేయకూడని పనులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు.
- 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన వెంటనే ప్రకటించిన ఓట్ల శాతానికి, తుది ఓట్ల శాతానికి మధ్య భారీగా తేడాలు ఉన్నాయంటూ వస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం తిరస్కరించింది.

---

## విద్య, ఉద్యోగ సమాచారం

**యూజీసీ నెట్ జూన్-2024 పరీక్షల షెడ్యూలు**

యూజీసీ నెట్ జూన్-2024 పరీక్షల సవరించిన షెడ్యూలును నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) విడుదల చేసింది. ఈ నెల 21 నుంచి వచ్చే నెల 4 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్షా కేంద్రాలకు సంబంధించిన వివరాల కోసం పరీక్షలకు 10 రోజుల ముందు ఎన్‌టీఏ వెబ్‌సైట్లు https:// ugcnet.nta. ac. in,www. nta.ac. inను సందర్శించవచ్చు.

**అస్సాం రైఫిల్స్‌లో 84 వేల ఖాళీలు**

సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సీఏపీఎఫ్), అస్సాం రైఫిల్స్ (ఏఆర్)లలో 84,106 ఉద్యోగ ఖాళీలు ఉన్నట్టు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ రాజ్యసభలో తెలిపారు. రెండు బలగాలలో మొత్తం 10,45,751 సిబ్బందికి గాను ఈ ఏడాది జూలై 1 నాటికి 84 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, 2023 ఏప్రిల్ నుంచి 2024 ఫిబ్రవరి మధ్య 67,345 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని, మరో 64,091 ఖాళీల భర్తీకి చేపట్టిన ప్రక్రియ వివిధ దశలలో ఉందని చెప్పారు.

**కామన్ అడ్మిషన్ టెస్ట్ (CAT) 2024**

మేనేజ్‌మెంట్ స్కూళ్లలో ప్రవేశాలకు సంబంధించిన కామన్ అడ్మిషన్ టెస్ట్ (CAT) 2024 ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. క్యాట్ 2024 పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు https://iimcat.ac.in/ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. క్యాట్ 2024 రిజిస్ట్రేషన్ సెప్టెంబర్ 13 (సాయంత్రం 5 గంటలు) ముగుస్తుంది. డైరెక్ట్ లింక్, అర్హత ప్రమాణాలు, ముఖ్యమైన తేదీలు, పరీక్ష ఫీజు, ఐఐఎం ఎంపిక ప్రక్రియకు సంబంధించిన వివరాలను కూడా అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు. క్యాట్ 2024 ప్రవేశ పరీక్షను ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ కోల్కతా నిర్వహిస్తుంది.

క్యాట్ 2024 రిజిస్ట్రేషన్ విండో ఆగస్టు 1 ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. దరఖాస్తు గడువు సెప్టెంబర్ 13 సాయంత్రం 5 గంటలకు ముగుస్తుంది. క్యాట్ 2024 అడ్మిట్ కార్డులను నవంబర్ 5వ తేదీన విడుదల చేస్తారు. క్యాట్ 2024 ప్రవేశ పరీక్షను నవంబర్ 24వ తేదీన, ఫలితాలు జనవరి రెండో వారంలో విడుదల చేస్తారు.

క్యాట్ 2024 పరీక్షా విధానం:

ఈ క్యాట్ పరీక్షలో మూడు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్



1లో వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్ (వీఏఆర్సీ).. సెక్షన్ 2లో డేటా ఇంటర్ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్ (డీఐఎల్ఆర్).. సెక్షన్ 3లో క్వాంటిటేటివ్ ఎబిలిటీ (క్యూఏ/క్వాంట్స్) సంబంధించిన ప్రశ్నలుంటాయి . క్యాట్ 2024 వ్యవధి 120 నిమిషాలు. అంటే అభ్యర్థులకు ప్రతి విభాగానికి సమాధానాలు రాయడానికి 40 నిమిషాలు కేటాయిస్తారు.

**కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం**

ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో అర్ధంతరంగా ఆగిపోయిన కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా చేపట్టేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. ఈ నియామక ప్రక్రియకు సంబంధించి న్యాయస్థానాల్లో గతంలో కొన్ని కేసులు దాఖలై ఉన్నందున వాటిపై న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని తదుపరి కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్‌లో 2022 నవంబరు 28వ తేదీన 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈఉద్యోగాల భర్తీ కోసం గతేడాది జనవరి 22న నిర్వహించిన ప్రిలిమ్స్ రాత పరీక్షకు 4,58,219 మంది హాజరవ్వగా, వారిలో 95,208 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. గతేడాది ఫిబ్రవరి 5వ తేదీన ఈ ఫలితాలు విడుదలయ్యాయి. వీరందరికీ ఆ వెంటనే రెండో దశలో దేహదారుఢ్య, శారీరక సామర్థ్య (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహణకు హాల్‌టికెట్లూ జారీ చేశారు. ఐతే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో వాయిదా వేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వం నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకుంది.

**5291 పీవో, స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టులు**

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ప్రొబేషనరీ ఆఫీసర్/ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (IBPS) నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 4455 ఖాళీలను భర్తీ చేయనున్నారు. బీవోబీ, బీవోఐ, కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, ఐవోబీ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్, యూకో బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు. వీటితోపాటు ప్రభుత్వ బ్యాంకుల్లో 896 స్పెషలిస్ట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి ప్రకటన కూడా విడుదలైంది.

**అర్హతలు**

- డిగ్రీ పూర్తి చేసి ఉండాలి.
- 20-30 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి.

**ఎంపిక విధానం**

- ప్రిలిమినరీ, మెయిన్ రాత పరీక్షలు, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వైద్య పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు విధానం**

- అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఆగస్టు 21లోగా దరఖాస్తు చేసుకోవాలి.
- పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: https://ibps.in చూడవచ్చు.